### పోలవరంను.. కూలవరం అనే ధైర్యం ఉందా?: కెటిఆర్






# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


### పాక్ వరద మృతులు 321కి చేరిక





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 230 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 17 ఆగస్టు 2025


# బీజేపీ ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక నేడే!




**న్యూఢిల్లీ,ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** ఉప రాష్ట్రపతి పదవికి జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఎంపిక ఆదివారం జరిగే అవకాశం ఉంది. నేడు జరిగే ఆ పార్టీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో అభ్యర్థిని ఎంపిక చేసి, అభ్యర్థి పేరును సోమవారం ప్రకటించే అవకాశం కనిపిస్తున్నది. ఈ రేసులో కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్, గుజరాత్ గవర్నర్ దేవవ్రత్ ఆచార్య ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం.

# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

### సరదాగా మాట్లాడుకున్న ట్రంప్,పుతిన్

### సైనిక దర్పంతో ప్రదర్శించిన ట్రంప్




**వాషింగ్టన్,ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం మిగతా2లో...



# క్రమశిక్షణా కమిటీకి రాజగోపాల్ వ్యవహారం: పిసిసి

**హైదరాబాద్,ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం క్రమశిక్షణా కమిటీ చూసుకుంటుందని, ఆయన ఏ ఉద్దేశంతో అన్నారో తెలుసుకుంటామని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నారని మునుగోడు మిగతా2లో...

# నేటి నుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర



### లాపతా ఓట్ అంటూ రాహుల్ పోస్ట్

### నిమిషం నిడివితో ఎక్స్‌లో వీడియో

### సెప్టెంబర్ 1 వరకు బీహార్ అంతటా రాహుల్ పర్యటన

**న్యూఢిల్లీ/పాట్నా,ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా, ప్రజల ఓటు- హక్కుపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా మిగతా2లో...

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

### సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం, తుమ్మల






# నక్సలైట్లు దేశభక్తులెలా అవుతారు: బండి

**హైదరాబాద్,ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** నక్సలైట్లే దేశ భక్తులని కొంత మంది అర్బన్ నక్సలైట్లు- చూపే ప్రయత్నం చేస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. నక్సలైట్లు ఏ దేశానికి భక్తులు?.. నక్సలిజాన్ని అంత మొందించడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం.. నక్సలిజం ఇప్పటి వరకి సాధించినది శూన్యం.. ఛత్తీస్‌గఢ్ లో పేదరిక నిర్మూలన జరిగిందా.. జాతీయ పతాకాన్ని ఎగుర వేసే పరిస్థితి లేదు.. నక్సలైట్లు- తుపాకీ గొట్టం మిగతా2లో...

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కండి

### వాగులు వంకలు

### పొంగే ప్రమాదం ఉంది

### కలెక్టర్లు క్షేత్రస్థాయికి

### వెళ్లి సమాచారం

### సేకరించాలి

### సహాయ బృందాలతో

### సమన్వయం చేసుకోవాలి



**హైదరాబాద్,16(పిసిడబ్ల్యు న్యూస్):** భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాల పల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు మిగతా2లో...

# నాన్న అడుగుజాడల్లో నడుస్తూ, విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాలు

### జర్నలిస్ట్ స్థాయి నుండి ఉద్యోగ విరమణ

### విద్యుత్ ఉద్యోగుల సంఘాలలో ముఖ్య పాత్ర

### విద్యుత్ శాఖలో హెల్పర్‌గా చేరి ఆగస్టు నెలాఖరులో ఉద్యోగ విరమణ పొందుతున్న రౌతు రమేష్ కుమార్

### అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు, మహాత్మ జ్యోతిరావు పూలే ఫెలోషిప్ అవార్డు, దళిత రత్న అవార్డులు

**హనుమకొండ,ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ ఉమ్మడి జిల్లా కు చెందిన రౌతు రమేష్ కుమార్ నాన్న అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థి దశ నుంచే ఉద్యమాల బాట పట్టాడు. విద్యార్థి నాయకుడిగా విద్యారంగ సమస్యలపై అనేక ప్రజా, సామాజిక, దళిత ఉద్యమాలలో పాల్గొంటూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని రౌతు రమేష్ కుమార్ సంపాదించుకున్నారు. విద్యుత్ శాఖలో హెల్బర్ గా చేరి, పదోన్నతులు పొందుతూ, విద్యుత్ ఉద్యోగుల సంఘాలలో అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు పొందారు. ఓ వైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరోవైపు దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడిగా నిరంతరం ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూ, దళిత బహుజనుల సమస్యలపై పోరాడుతున్నారు. ఆగష్టు నెల 1964 సంవత్సరములు జన్మించిన సందర్భంగా ఇదే నెలాఖరులో రౌతు రమేష్ కుమార్ ఉద్యోగ విరమణ పొందుతున్నారు. ఓవైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరోవైపు సామాజిక ఉద్యమాల్లోనూ రౌతు రమేష్ కుమార్ చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి, దళిత సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడిగా 12 సంవత్సరాల పాటు కొనసాగుతున్నారు. ఈ క్రమంలో ఆయన అనేక అవార్డులు పొందారు. అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు (2010), మహాత్మ జ్యోతిరావు పూలే ఫెలోషిప్ అవార్డు (2011), దళితరత్న అవార్డు (సాంఘిక సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం- 2013) అవార్డులు పొందారు.

**విద్యార్థి దశ నుంచే ఉద్యమాలు..**

రౌతు రమేష్ కుమార్ విద్యార్థి దశ నుంచే ఉద్యమబాట పట్టాడు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్‌ఎఫ్) పరకాల డివిజన్ అధ్యక్షులుగా 1980-82 వరకు, ఏఐఎస్‌ఎఫ్. జిల్లా సమాఖ్య సభ్యుడిగా పనిచేశారు. 1982-85 ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. జర్నలిస్టుగా ఈనాడు, ఉదయం, కృష్ణ పత్రికలలో పనిచేశారు. ఇలా విద్యార్థి నాయకుడిగా, జర్నలిస్టుగా నిత్యం ప్రజా సమూహంలో ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడ్డారు.

**హెల్పర్‌గా ఉద్యోగంలో చేరి...**

1993 సంవత్సరంలో ఏపీఎస్ బీ సంస్థలో హెల్పర్గా రౌతు రమేష్ కుమార్ నియామకమయ్యారు. తొలుత 1993 సంవత్సరం హసన్ పర్తి మండలం, జయగిరి గ్రామంలో హెల్పర్ గా 2000 సంవత్సరం వరకు పనిచేశారు. 2000-2005 సంవత్సరం





వరకు ఏఎల్‌ఎంగా గోపాల్ పూర్‌లో పని చేశారు. 2005 సం.రంలో లైన్ మెన్ పదోన్నతి పొంది పెద్దాపూర్. గ్రామం ఆత్మకూరు సెక్షన్‌లో పని చేశారు. 2009 సంవత్సరంలో ఏనుగల్లులో లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై లైన్ ఇన్స్పెక్టర్ గా దామెర సెక్షన్ కు వెళ్లారు. తిరిగి చౌటపల్లి, ఎల్లాపూర్, నాగారం లలో విధులు నిర్వహించారు. ఇలా మొత్తంగా విద్యుత్ సంస్థలో 33 సంవత్సరాలు వృత్తి జీవితం గడిపారు.

**కార్మిక నాయకునిగా...**

ఏపీఎస్‌ఈబీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్లో జిల్లా ఉపాధ్యక్షునిగా, వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా అధ్యక్షునిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా 26 సంవత్సరాలు రౌతు రమేష్కుమార్ పనిచేశారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (5.నం 202/ 2010)లో కంపెనీ ఉపాధ్యక్షునిగా పనిచేస్తున్నారు. టీఎస్ఈ ఈయూ -327 ఐఎన్టీయూసీలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిగా మూడు సంవత్సరాలు పనిచేశారు. కార్మిక నాయకుడిగా కార్మికుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేస్తున్నారు.

**సామాజిక ఉద్యమాల్లో...**

ఓవైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరోవైపు సామాజిక ఉద్యమాల్లోనూ రౌతు రమేష్కుమార్ చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి, దళిత సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడిగా 12 సంవత్సరాల పాటు (4 సార్లు) కొనసాగుతున్నారు. ఈ క్రమంలో ఆయన అనేక అవార్డులు పొందారు.

**నాన్న అడుగుజాడల్లో...**

రౌతు రమేష్ కుమార్ స్వగ్రామం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం, ఇస్సిపేట గ్రామం. తల్లిదండ్రులు రౌతు మధురమ్మ- రౌతు మనోహర్. తండ్రి రౌతు మనోహర్ ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు, ఒకటి నుండి మూడవ తరగతి వరకు మాందారిపేటలో, 4వ తరగతి నుండి 10 తరగతి వరకు జెడ్పీహెర్ఎస్ శాయంపేటలో చదువుకున్నారు. తన మేనమామ గుంటి ఆనందం (టీచర్) పర్యవేక్షణలో రమేష్ కుమార్ చదువుకున్నారు. ఇంటర్మీడియట్ విద్యా ప్రభుత్వ జూనియర్ కళాశాల పరకాల, బీఏ - ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల హనుమకొండ, ఐటీఐ- ఎలక్ట్రీషన్ కోర్స్ వరంగల్లో పూర్తి చేశారు. 1985వ సంవత్సరం జూన్ 1వ తేదీన పరకాలలోని ప్రకాష్ భవన్లో ప్రమీలతో ఆయన వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు రౌతు అరుణ్ క్రాంతి కుమార్ (న్యాయవాది), రౌతు అరుణ్ సాయికుమార్ కలరు. రమేష్ కుమార్ భవిష్యత్తులో సామాజిక, దళిత సంఘాలలో పాల్గొంటూ, ముందు తరానికి నా సూచనలు, సలహాలు అందిస్తానని జిల్లా ప్రతినిధికి తెలిపారు.

# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్దాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుందని అంతా భావించారు. కానీ, అందుకు భిన్నంగా ట్రంప్-పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. కాసేపటి తర్వాత పుతిన్ అక్కడకు విచ్చేశారు. రష్యా అధ్యక్షుడికి ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా ట్రంప్ తమ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడం చర్చ నీయాంశంగా మారింది. వీరిద్దరూ అక్కడ ఏర్పాటు- చేసిన పోడియం వద్దకు వెళ్తుండగా..వారి పైనుంచి బీ-2 బాంబర్లు, పలు రకాల ఫైటర్ జెట్లు- ప్రయాణించాయి. వాటిని చూసి పుతిన్ ఆశ్చర్యపోయారు. ఇక, వీరు ప్రయాణిస్తున్న కాన్వాయ్ వెళ్లే మార్గంలోనూ యుద్ధ విమానాలు వరుసగా పార్క్ చేసి ఉన్నాయి. ఇటీ-వల ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం టెహ్రాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అమెరికా ఈ బీ-2 బాంబర్లను వాడిన సంగతి తెలిసిందే. తమ సైనిక సామర్థ్యాలను పరోక్షంగా పుతిన్‌కు చెప్పేందుకే ట్రంప్ ఈ మిలిటరీ విన్యాసాలు చేయించి ఉంటారని తెలుస్తోంది. రష్యా కూడా అణ్వాయుధ సామర్థ్యం కలిగిన దేశమే..! వీరి భేటీ- సందర్భంగా మరో ఆసక్తికర ఘటన చోటు-చేసుకుంది. సాధారణంగా పుతిన్ ఎక్కడకు వెళ్లినా తన సొంత వాహనాలను తీసుకెళ్తుంటారు. అలాస్కాకు కూడా మాస్కో నంబర్‌ప్లేట్ ఉన్న వాహనశ్రేణి చేరుకుంది. అయితే, అందులో కాకుండా.. ట్రంప్‌తో కలిసి అమెరికా అధ్యక్షుడి 'బీస్ట్' వాహనంలో పుతిన్ ప్రయాణించడం ఆశ్చర్యపర్చింది. ఈ రైడ్ ముందస్తు ప్రణాళికలో భాగమో కాదో తెలియనప్పటికీ.. వీరిద్దరూ బీస్ట్‌లో వెనుక సీట్లో కూర్చుని సమావేశ వేదిక వద్దకు వెళ్లారు. 10 నిమిషాల ఈ ప్రయాణంలో ట్రంప్ మాట్లాడుతుండగా పుతిన్ నవ్వుతూ కన్పించారు.

# నేటి నుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆదివారం 'ఓటు- అధికార్ యాత్ర'ను చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత అఖిలేష్ ప్రసాద్ సింగ్ తెలిపారు. ఆయన శనివారం పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బీహార్‌లో ఓటు- అధికార్ యాత్రను ససారం నుంచి రాహుల్ గాంధీ ప్రారంభించనున్నారు. ఈ యాత్ర బహుశా సెప్టెంబర్ 1న ముగియనుంది. ఈ యాత్ర ముగిసేవరకు రాహుల్ రాష్ట్రంలోనే ఉండనున్నారు. ఈ యాత్ర కోసం ముందుగానే అనుమతులు తీసుకున్నాము. ఈ యాత్ర రాష్ట్రంలోని 25 జిల్లాలను కవర్ చేస్తుంది. ఆగస్టు 20, 25, 31 తేదీల్లో యాత్రకు విరామం. సెప్టెంబర్ 1 పాట్నాలో జరిగే ర్యాలీతో ఈ యాత్ర ముగుస్తుంది. ఈ యాత్రలో బీహార్ అసెంబ్లీ ప్రతిపక్షనేత తేజస్వియాదవ్ పాల్గొంటారు. ఆర్‌జెడితోపాటు- ఇండియా బ్లాక్‌లోని ఇతర పార్టీలైన వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొనున్నారని ఆయన అన్నారు.బిహార్ ఓటర్ల జాబితాలో లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి వ్యతిరేకంగా 'లాపతా ఓటు-' అనే -టైటిల్‌తో వీడియోను ఎక్స్‌లో శనివారం విడుదల చేశారు. నిమిషం నిడివి ఉన్న ఆ వీడియోలో.. పోలీసు స్టేషన్‌లో ఓ వ్యక్తి తన ఓటు- చోరీ చేశారని, ఇంకా లక్షల ఓట్లు- చోరీ అయ్యాయని అధికారులకు ఫిర్యాదు చేస్తారు. పోలీసు సిబ్బంది చెక్ చేసి అందులో తమ ఓట్లు- కూడా గల్లంతుకావడంతో నిర్ఘాంతపోతారు. అలా ఆ వీడియా ముగుస్తుంది. దీనిని రాహుల్ తన అధికారిక ఎక్స్‌లో పోస్టు చేస్తూ.. ఓటర్లందరూ చైతన్యంతో ఓ ఉద్యమంలా ముందుకు సాగాలి. మీ ఓటు- చోరీ అయితే మీ ప్రాథమిక హక్కు చోరీ అయినట్లే అని పేర్కొన్నారు.వ్యతిరేకంగా మనమందరం ఉద్యమంగా పోరాడి మన హక్కులను కాపాడుకుందామన్నారు. ఓట్ల చోరీ అనేది 'డూ ఆర్ డై' సమస్యగా కాంగ్రెస్ పేర్కొంది. ఓట్లు- గల్లంతైన వారి కోసం ఓ వెబ్ పోర్టల్‌ను కూడా ప్రారంభించింది. అందులో పోల్ ప్యానెల్ నుంచి ఓట్ల గల్లంతుకు వ్యతిరేకంగా నమోదు చేసుకోవడానికి, అధికారుల నుంచి జవాబుదారీతనం కోరడానికి, డిజిటల్ ఓటరు జాబితాల డిమాండ్‌కు మద్దతు తెలియజేయడానికి ఆ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది.

# క్రమశిక్షణా కమిటీకి రాజగోపాల్ వ్యవహారం: పిసిసి

(మొదటి పేజీ తరువాయి)

నియోజక వర్గం అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా వివక్ష చూపిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి వ్యవహారం పరిశీలించాలని క్రమశిక్షణ కమిటీని ఆదేశించామని, రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని తెలియజేశారు. బిసి రిజర్వేషన్ల విషయంలో త్వరలో స్పష్టత వస్తుందని, మార్వాడీలు మనలో ఒకరని, వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ ప్రాజెక్టుల గురించి టిడిపి ఆలోచించడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం నుంచి టిడిపి బయటికి రావాలని అన్నారు. అద్దంకి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతోందని మండిపడ్డారు. తమ వాట కోసం.. తాము కొట్లాడితే మీకు వ్యతిరేకం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఆంధ్రా నీటి పంపకాల్లో బిజెపి నష్టం కలిగిస్తోందని అద్దంకి దయాకర్ విమర్శించారు.


# నక్సలైట్లు దేశభక్తులెలా అవుతారు: బండి

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా సాధించినది ఏమిటి? అని ప్రశించారు. భద్రతా, అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. అయితే, భారతదేశంలో నక్సలిజం నిర్మూలించడంలో కేంద్ర ప్రభుత్వం సక్సెస్ అయ్యింది అని కేంద్ర హోంమంత్రి బండి సంజయ్ చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ నక్సల్స్ తో చర్చలు జరుపాలని కోరారు.. అపరేషన్ కాగార్ ఆపాలని కోరారు.. రేవంత్ రెడ్డికి నక్సలిజంపై ద్వంద విధానం ఉంది.. రాష్ట్రంలో నక్సలైట్స్ పై నిషేధం విధించారు.. కేంద్రం మాత్రం చర్చలు జరపాలని అంటారు అని ఎద్దేవా చేశారు.

# పాక్ వరద మృతులు 321కి చేరిక

**లాహోర్,ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ల్లోని పలు ప్రాంతాల్లో వరదలకు మృతి చెందిన వారి సంఖ్య 321కు చేరుకుంది. ఈ విషయాన్నిఅక్కడి అధికారులు వెల్లడించారు. గల్లంతయిన వారి కోసం గాలిస్తున్నారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా రెండు రోజుల్లోనే 321 మంది మరణించినట్లు- అధికారులు వెల్లడించారు. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోనే 307 మంది చనిపోయినట్లు- ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం పేర్కొంది. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని లోయర్ దిర్, బజౌర్, అబోటాబాద్, జబ్రారీతో సహా పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో భారీ విధ్వంసం చోటు-చేసుకుంది.



# రాహుల్ విమర్శలకు స్పందించనున్న ఇసి

- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించే ఛాన్స్




**న్యూఢిల్లీ,ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** రాహుల్ విమర్శలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధం అవుతోంది. కర్ణాటక, బిహార్ సహా దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విమర్శలకు చెక్ పెట్టేందుకు ఈసీ సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఓట్ల చోరీ ఆరోపణల వేళ.. ఆదివారం సమావేశం నిర్వహించనున్నట్లు- సమాచారం. బిహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటు- అధికార యాత్ర'ను ప్రారంభించనున్న రోజే ఈ సమావేశం ఏర్పాటుకు ముందుకు రావడం గమనార్హం. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలో తప్ప.. ఇతర అంశాలపై ఎన్నికల సంఘం అధికారికంగా విలేకరుల సమావేశం నిర్వహించడం చాలా అరుదు. ఆదివారం నిర్వహించనున్న మీడియా సమావేశం వెనుక అసలు కారణాన్ని వెల్లడించన ప్పటికీ.. కొంతకాలంగా ఈసీపై వెల్లువెత్తుతున్న ఆరోపణలకు సంబంధించినదని అధికారులు తెలిపారు. ప్రతిపక్షాలు 'ఓటు- చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని ఈసీ ఇప్పటికే తప్పుపట్టింది. తప్పుడు కథనాలకు కారణమయ్యే ప్రచారాన్ని చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. బిహార్‌లో ఓట్ల ప్రత్యేక సమగ్ర సవరణ, ఓట్ల చోరీపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నా యి. కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్లు- చోరీకి గురయ్యాయని రాహుల్ గాంధీ ఇటీవల ఆరోపించారు. కర్ణాటకలోని ఒక్క మహాదేవపురలోనే లక్ష ఓట్ల చోరీ జరిగిందన్నారు. ఈ ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరింది. లేనిపక్షంలో దేశానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ పరిణామాల నడుమే కీలక సమావేశానికి సిద్ధమైనట్లు- తెలుస్తోంది.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కండి

(మొదటి పేజీ తరువాయి)

నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించా మని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకు ంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు- ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని.... పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు- చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటు-వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటు-లో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం,పశునష్టం చోటుచేసు కోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## పోలవరంను.. కూలవరం అనే ధైర్యం ఉందా?: కెటిఆర్



**హైదరాబాద్,ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు కాఫర్ డ్యామ్ కుంగిపోవడంపై కాంగ్రెస్, బిజెపికి మాట్లాడే ధైర్యం ఉందా అంటూ బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఫైరయ్యారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. జాతీయ హోదా ఇచ్చి, ఎన్డీఏ ప్రభుత్వమే నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టులో కాపర్ డ్యాం కుంగిపోయి, కొట్టుకుపోయినా NDSAకి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. అదే కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే.. కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బిజెపి నేతలకు పోలవరంను.. కూలవరం అనే దమ్ము ధైర్యం ఉందా? అని నిలదీశారు."అసెంబ్లీ ఎన్నికల వేళ అత్యంత అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై కేవలం 24 గంటల్లోపే NDSAను దించి బిఆర్‌ఎస్ పై బురజల్లిన బిజెపి నేతలు.. కళ్లముందు రెండోసారి కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్ పై ఎందుకు మౌనంగా ఉన్నారు?. తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరంకు మరో నీతా?. ఏకంగా 10 అడుగుల వెడల్పు, 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యాంను గుట్టుచప్పుడు కాకుండా ఎపిలో యుద్ధప్రాతిపదికన రిపేర్ చేస్తున్నారు. అదే తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్ పోయలేదు. దీనికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూర?త్వమే" అని కెటిఆర్ మండిపడ్డారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం, తుమ్మల



**హైదరాబాద్,ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, అందుకు తగిన విధంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అభ్యర్థి ముఖ్యం కాదని, అది పార్టీ చూసుకుంటుందని అన్నారు. మనమంతా ఐక్యంగా పోరాడి కాంగ్రెస్ సత్తా చాటాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నేతలతో మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఎర్రగడ్డ డివిజన్‌లో నేతలంతా ఐక్యంగా పని చేయాలని, అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్ బూత్ కో-ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు- చేసుకోవాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బూత్‌ల వారీగా డివిజన్‌లో ఉన్న 46 బూత్‌ల పరిధిలో సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే అది రాష్ట్ర అభివృద్ధికి సంకేతం అవుతుందన్నారు. తామంతా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని మంత్రులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత అజారుద్దీన్ సహా స్థానిక నేతలు పాల్గొన్నారు.

# వర్ష నష్టాలు జరక్కుండా చూడండి

**కల్వర్టుల, కాజ్‌వేల వద్ద అప్రమత్తం**

**ఆర్ అండ్ బి అధికారులకు సూచన**

**అధికారులతో సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి**




**హైదరాబాద్,ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆర్‌అండ్‌బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. అధిక వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, వంతెనల వివరాలపై ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా 454 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. 629 కిలో మీటర్ల రోడ్లు దెబ్బతిన్నట్లు- అధికారులు నివేదిక ఇచ్చినట్లు- చెప్పారు. రోడ్ల మరమ్మత్తులపై పనులు ప్రారంభించినట్లు- పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేసిన నాణ్యతా రహిత రోడ్ల వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పాడ్డాయని ఆరోపించారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రోడ్ల డ్యామేజీపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు- మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. 171 చోట్లలో ఇంకా కాజ్ వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు- పేర్కొన్నారు. 108 రాకపోకలకు ఇబ్బంది ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు- చెప్పారు. 71 చోట్ల క్లియర్ చేయగా.. మిగతా చోట్ల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు- వివరించారు. వాగుల వెంట 58 కి.మీ రోడ్డు కోతకు గురైందని, అందులో 378 మీటర్ల రోడ్డును ప్రభుత్వం మూసివేసిందని తెలిపారు. మొత్తంగా 147 చోట్లలో కాజ్ వే, మైనర్ బ్రిడ్జిలు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు- వెల్లడించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అవసరమైతే తప్ప రావొద్దని మంత్రి సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు కల్వర్టులు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల వద్ద ఇంజినీర్లు విధిగా తరచూ క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలన్నారు. ప్రాణనష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు. అందుకు పోలీస్, విద్యుత్, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీ రాజ్ శాఖల విభాగాలతో ఆర్ అండ్ బీ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజా రవాణాకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తెగిన రోడ్లు, కల్వర్టులు వద్ద తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అధికారులు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని, క్షేత్ర స్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.

# మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**హన్మకొండ ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** వాహన దారులు మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వాహన దారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాహన దారులు ప్రత్యక్షం గా లేదా పరోక్షంగా రోడ్డు ప్రమాదాలకు కారణమ వుతున్నారని, అటువంటి ప్రమాదాల్లో స్వయంగా ప్రాణాలు కోల్పోయే ఘటనలు కూడా సంభ విస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కారణంగా అనేక కుటుంబాలు తీరని నష్టాన్ని చవి చూస్తున్నాయని, ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ తరఫున డ్రంక్ అండ్ డ్రైవ్ నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ చర్యల్లో భాగంగా ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వాహన దారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయం లోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్‌లో కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీసులకు చిక్కిన వాహన దారులకు కౌన్సిలింగ్ నిర్వహించ బడుతుంది. అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచి, వారి తప్పిదానికి తగిన శిక్షలు విధించ బడుతున్నాయని కమిషనర్ తెలిపారు. ఆగస్టు 09వ తేదీ నుండి వారం రోజుల్లో జరిగిన తనిఖీల్లో మొత్తం కేసులు 324 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కేసులు నమోదు అయ్యాయి. ఇందులో 16 మంది వాహనదారులకు కోర్టు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించగా, మిగితా మొత్తం వాహన దారులు కోర్టుకు 3,95,400/- జరిమానా చెల్లించారు. ఇందులో హన్మకొండ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో 121 కేసులు నమోదు కాగా, నలుగురుకి జైలు శిక్ష పడగా, 1,36,400/-రూపాయల జరిమానాను కోర్టు చెల్లించారు. ఇదే రీతిలో కాజీపేట ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో కేసుల106 కేసుల్లో ఐదుగురికి జైలు శిక్ష పడగా,1,69,300/- జరిమానా, వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 97 కేసుల్లో ఐదుగుకి జైలు శిక్ష పడగా, మిగితా కేసుల్లో 89,700/- జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ తెలిపారుఈ సందర్భంగా కమిషనర్ వాహన దారులకు సూచిస్తూ "మీ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎట్టి పరిస్థితు ల్లోనూ మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ తప్పిదం వల్ల ఇతరుల ప్రాణాలు పోవచ్చు. కొందరు శాశ్వతంగాను, మరికొందరు జీవితాంతం మానసిక లేదా శారీరక వికారాలతో బాధపడే పరిస్థితి ఎదుర్కొంటారు. వాహన దారులు మీ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ పోలీసుల ప్రధాన లక్ష్యం" అని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

# సుజాత విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం







**హన్మకొండ ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** 66 వ డివిజన్ కేంద్రం లోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల హసన్ పర్తి యందు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన 66 వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పతాకావిష్కరణ గావించిన అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ ఎందరో త్యాగ మూర్తులు దేశం కోసం సమర్థన మాన ప్రాణాలను త్యాగం చేసి బ్రిటిష్ వారి నుండి స్వాతంత్రం సాధించు కోవడం జరిగినది ఇప్పటికీ 79 సంవత్సరాలు స్వేచ్ఛ భారతావనిలో దేశం అనేక రంగాల్లో ముందంజ వేయడం జరిగింది శాస్త్ర సాంకేతిక రంగాలు విద్య వైద్య రంగము ఆర్థిక రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుపుటకు భావి భారత పౌరులుగా మీరందరూ చక్కటి విద్య అభ్యసించి నాటి త్యాగ మూర్తులు సాధించిన స్వేచ్ఛ స్వాతంత్రాలను కాపాడుకుంటూ దేశాభి వృద్ధికి పాటు పడాలని ఎందరో వీర యోధులు సాధించి పెట్టిన ఈ స్వాతంత్రమును పరి రక్షించుకుంటూ దేశ సేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరాంకరణ మాట్లాడుతూ నేడు పర్యా వరణము అతి పెద్ద సమస్యగా మారి రాబోయే కాలంలో మనిషి జీవనం ప్రమాదంలో పడుతున్నదని కాబట్టి పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి మనందరం ఈ స్వాతంత్ర దినోత్సవం రోజు ప్రతిజ్ఞగా చెట్లు నాటడం ప్లాస్టిక్ ను నిత్య జీవితంలో వినియోగించకపోవడం చేయాలని భారతదేశ పర్యావరణ పరిరక్షణలో కింది స్థాయిలో ఉన్నదాన్ని గుర్తుంచుకుంటూ విరివిగా చెట్లను పెంచి అనేక జీవరాసుల మునగడకు తోడ్పడాలని భావి భారత దేశ పౌరులుగా మీరంతా పర్యావరణ పరి రక్షణలో భాగస్వాములై మీ భావి జీవితాన్ని సుఖవంతం చేసుకుని ఆనంద కరమైన జీవితాన్ని గడపాలని కోరినారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులచే ఉపన్యాస పాటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీ నారాయణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ. వెంకట్ వి. అక్షిత్ రెడ్డి, పి. వెంకటేశ్వర్లు ఈ. ప్రవీణ్, సిహెచ్. సంధ్య, సుచిత్ర, ఎస్.సంధ్య సబిహా బేగం రాధా కుమారి ప్రవళిక దేవిక, అఖిల, గీత తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వరంగల్ వై ఆకారం బ్రిడ్జిని తక్షణమే మరమ్మత్ చేయాలి: ముక్కెర రామస్వామి డిమాండ్

**హన్మకొండ ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** ఎంసిపిఐయు పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శిథిలావస్థలో ఉన్న వై ఆకారం బ్రిడ్జిని నాయకులు కార్యకర్తలు సందర్శించడం జరిగింది. ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వరంగల్ వై ఆకారం బ్రిడ్జి 10 సంవత్సరాలు నిండక ముందే బ్రిడ్జి శిథిలావస్థలో మారిందన్నారు బ్రిడ్జి మొత్తం గుంతలు బడి సలాకు కంకర తేలి ప్రజలు ఇబ్బందులకు గురవుతు న్నారు రాత్రిపూట వీధిలైట్లు లేక ప్రతిరోజు వేలాదిమంది టూ వీలర్ ఫోర్ వీలర్ వెహికల్స్ నడుపుతున్న వాహనదారులు గుంతలలో పడి కాళ్లు చేతులు విరిగి హాస్పటల్ పాలవుతున్నార నీ అన్నారు. కోట్లాది రూపాయలను దుర్విని యోగం చేసి బ్రిడ్జిని నిర్మించిన కాంట్రాక్టర్లు నాణ్యత లేని ఐరన్ సిమెంటు తదితర సామాగ్రిని వాడడం వల్ల ఈ పరిస్థితి దాపురించిందని అన్నారు. ఇట్టి విషయంలో అనేక సార్లు ధర్నాలు చేసిన ఆర్ అండ్ బి అధికారులు ప్రజా ప్రతినిధులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు తక్షణమే బ్రిడ్జిని మరమ్మతులు చేసి ప్రజలకు న్యాయం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగ్గని మల్లికార్జున్ నగర్ కమిటీ సభ్యులు బావు రామస్వామి, శివ, హమాలి సంఘం నాయకులు అడప యాదగిరి, బిక్షపతి రాజ్ కుమార్ గట్టయ్య గుమాస్తా సంఘం నాయకులు రాజేందర్ మనోహర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌ని సన్మానించిన యూత్ కమిటీ సభ్యులు



**హన్మకొండ ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** భారతీయ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా వరంగల్ మహానగరం కాశిబుగ్గ తిలక్ రోడ్ ఎల్బీనగర్ లోతుకుంట లో శనివారం మన యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు జనం స్ఫూర్తి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పెండెల శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు, అనంతరం యూత్ అధ్యక్షులు ల్యాదల్ల రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి, వార్తల సేకరణలో పాటు, వరంగల్ నగరంలో మన్నలు పొందుతున్న మంచికి మారుపేరు శాంత గుణం గల వ్యక్తి పెండెల శ్రీనివాస్. ప్రజల నుండి ఏ సమస్య ఉన్న సాధ్య మైనం త వరకు ప్రజా ప్రతినిధులు గాని, అధికారులతో మాట్లాడి ఆ సమస్యను తీర్చే వరకు వదిలిపెట్టడని పేర్కొన్నారు, పలు డివిజన్ లో సిసి రోడ్ డ్రైనేజీ, వీధిలైట్స్, పారిశుద్ధ చెత్తాచెదారం, భూ కబ్జా భూములపై, పలు అంశాలపై అవగాహన కలిగి వార్త రూపంలో, ప్రజల సమస్యలపై అధికారులకు ప్రజా ప్రతినిధులకు, సమాజ అభివృద్ధిలో వారధిగా విలేకరిగా పాత్ర పోషిస్తున్నారని తెలిపారు, శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ సన్మానంతో మరింత బాధ్యత పెరిగిందని ఎప్పటికీ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై అధికారులు ప్రజాప్రతి నిధుల పై వార్త రూపంలో పోరాడుతానని, సన్మానించిన యూత్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి అజయ్ కుమార్, కోశాధికారి బిర్రు రాజు, ఉపాధ్యక్షులు బిర్రు సంపత్, సహాయ కార్యదర్శి ఈసంపల్లి కుమారస్వామి, సహాయ కో కార్యదర్శి ఇమ్మడి రాజు, ఆర్గనైజర్ దౌడు నిఖిల్ కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు, విలేకరులను సన్మానించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించవద్దు: సిఐ మచ్చ శివకుమార్



**హన్మకొండ ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ బస్టాండ్ సర్కిల్లో ప్రధాన రహదారిపై ఉండే ప్రైవేట్ వెహికల్స్ ఓనర్స్ మరియు డ్రైవర్లను స్టేషన్ పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది, రద్దీ సమయంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాల ని, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. తమ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన వెంటనే హనుమకొండ పోలీస్ వారికి, డయల్ 100 కి తెలియజేయాలని కోరారు.

# ప్రజలు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ క్రైమ్ ముప్పులు, సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్గి ఉండాలి

## ● సీఐ మచ్చ శివకుమార్







**హన్మకొండ ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** నేరాల నివారణలో, నేరస్తుల గుర్తింపులో సీసీ కెమెరాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని,ప్రతి షాప్, కాలనీలో అపార్ట్‌మెంట్, వీధి మలుపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని "సీసీ కెమెరాలు 24ี7 మూడవ కంటి"గా పని చేస్తాయని తెలిపారు విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఉండాలనిడ్రగ్స్ వాడకం ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తుందని, తల్లిదండ్రులు వారి పిల్లలతో ఎప్పటి కప్పుడు మాట్లాడుతూ గమనిస్తూ ఉండాలని కోరారు ఆన్‌లైన్ మోసాలు, బ్యాంక్ ఓటిపి / యుపిఐ ఫ్రాడ్లు, ఫేస్‌బుక్ / ఇన్‌స్టా గ్రామ్ హ్యాకింగ్ వంటి ముప్పులపై జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరితోనూ బ్యాంక్ పాస్‌వర్డ్, పర్సనల్ డేటా పంచుకోవద్దని,సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాల ని తెలిపారు. మనమంతా కలిసికట్టుగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి – డ్రగ్స్ కి దూరంగా ఉండి – సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉంటే మన సమాజం మరింత సురక్షితం అవుతుందని తెలిపారుఇట్టి కార్యక్రమంలో స్థానిక డివిజన్ పోలీస్ ఆఫీసర్ ఏఎస్ఐ రఘునారెడ్డి ఎస్సై పరశురాములు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్.ఆర్. యూనివర్సిటీ విద్యార్థుల సమగ్ర వ్యవసాయ ప్రదర్శన



**హన్మకొండ ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** ఎస్.ఆర్.యూనివర్శిటీ స్కూల్ అఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు, రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రాం లో భాగంగా నర్సింగరావు పల్లె గ్రామంలో ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్ ఇఫ్స్ ప్రోటో టైప్‌తో ప్రదర్శన నిర్వ హించారు గ్రామస్థులకు ఈ నమూనాను వివరిస్తూ, పంటలతో పాటు పశుపోషణ, కూరగాయల సాగు, తేనెటీగల పెంపకం వంటి విభిన్న వ్యవసాయ కార్య కలాపాలను ఏకీ కృతం చేసి, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందే విధానాలను చూపించారు. ఈ కార్యక్రమం స్కూల్ అఫ్ అగ్రికల్చర్ డీన్ డా. జి. భూపాల్ రాజ్ మార్గ దర్శకత్వంలో, రాప్ కో..ఆర్డినేటర్ జి. శ్రీకర్ రెడ్డి, గ్రామ కో..ఆర్డినేటర్ డా. రాథోడ్ లాల్, మరియు అగ్రానమీ ఫ్యాకల్టీ ఎం. శ్రావ్య సహకారంతో విజయ వంతంగా నిర్వహించ బడింది. గ్రామస్థులు ఈ ప్రదర్శనను ఆసక్తిగా వీక్షించి, ఇఫ్స్ పద్ధతి ద్వారా ఒకే భూమిలో పలు ఉత్పత్తులు పొందడం, ఖర్చులు తగ్గించడం, మరియు ఆదాయం పెంచుకోవడం వంటి ప్రయోజనాలను అర్థం చేసుకున్నారు. రైతులు ఈ విధానాన్ని తమ వ్యవ సాయంలో అనుసరించేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. ఈ ప్రదర్శనలో పాల్గొని, వివరణ అందించి న విద్యార్థులు: ఎస్. వాంగ్మయి, ఎ. సహజ, అశ్రిత, జి. సంధ్యా, జి. శివాని, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# జై భీమ్ యూత్ అధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ...

**హన్మకొండ ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** వెల్లంపల్లి గ్రామంలో 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జై భీమ్ యూత్ సొసైటీ అధ్వర్యం లో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా యూత్ అధ్యక్షులు బొట్ల అరుణ్ కుమార్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. అంతరం వారు స్వాతంత్ర సమర యోధుల పోరాటాలను గుర్తు చేస్తూ స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను ప్రసంగించడమైనది. ఈ కార్యక్రమానికి ఇంచార్జీ కాకి శరత్ చంద్ర, ప్రధాన కార్యదర్శి బరిగేల విజేందర్, కార్యదర్శి టెనమ్, ఆర్గనైజర్ భవేష్ , సలహాదారు సతీష్, సభ్యులు సుమంత్, జానీ, ఆది, చరణ్, లాడెన్, పవన్, నవీన్, ప్రసన్న కుమార్, గ్రామ పెద్దలు వార్త అశోక్, పోతుగల్లు అశోక్, రత్నాకర్, డబ్బా రాజయ్య, ఏకు రమేష్, శ్రీను, కానిపర్తి రాజయ్య, జారీ మరియు ఇతరులు పాల్గొనడం జరిగింది.



## వాసవి క్లబ్ కాపుల్స్ అధ్యక్షుడు జిల్లా జగదీష్ గారి ఆద్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు





**గంగాధర, ఆగస్టు 16(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్ సభ్యులకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు ఈరోజు కృష్ణాష్టమి సందర్భంగా గోసేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక గిద్ద పెరమాండ్ల ఆలయంలో గోవులకు అటుకులు బెల్లం మరియు పండ్లు పెట్టడం జరిగినది. అలాగే కృష్ణ ఆలయంకు వెళ్లి శ్రీకృష్ణుని దర్శనం చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులందరికీ ధన్యవాదములు.

## ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు





**గంగాధర, ఆగస్టు 16(పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్‌లో గంగాధర మండల ఆర్యవైశ్య సోదరులు వర్ధక సంఘం ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో జెండా ఆవిష్కరణ చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తి గీతాన్ని ఆలపించి స్వీట్లు పంపిణీ చేసుకుని ఘనంగా వేడుకలు నిర్వహించినారు. నలుమాచు హరికిషన్,పడకండి శ్రీనివాస్ ,రేగురి కరుణాకర్, పడకంటి సంతోష్, బొడ్ల లక్ష్మీకాంతం, చిలువేని మనోహర్, విశ్వనాథ నాగరాజు, విశ్వనాథం రమేష్,బొడ్ల ప్రవీణ్ కుమార్, చిలువేరి సతీష్,చిలువేరి శ్రీనివాస్,చిలువేరి మనోహర్, బోనగిరి రమేష్, నార్ల రాము, గుండా సత్యనారాయణ, గౌరీశెట్టి రమేష్, గుండా రమేష్,బొడ్ల మధుసూదన్, రేగురి రాజేందర్, విశ్వనాథ మహేష్, బొల్లం అనిల్, మహేందర్, నరేష్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జేడీ మల్లంపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకుల పరామర్శ



**ములుగు న్యూస్ ఆగస్టు 16(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా, జేడీ మల్లంపల్లి మండలం:మండలంలోని మంచినీళ్ళపల్లి గ్రామానికి చెందిన పార్టీ క్రియాశీల సభ్యుడు మోత్కూరి రాజ్ కుమార్ ఆరోగ్యం బాగా లేనందున మండల పార్టీ నాయకులు పరామర్శించారు. రాజ్‌కుమార్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ఆయనకు ధైర్యం చెప్పిన నాయకులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్, మాజీ ఎంపిటిసి మాచర్ల ప్రభాకర్, జిల్లా యూత్ అధికార ప్రతినిధి రేణికుంట్ల సురేష్, కట్ల గణపతి, జిల్లా యూత్ వింగ్ చోటు మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సీడ్ వినాయకుడిని అందజేసిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్

**● గంగాధరకు చెందిన ఉద్భావ్ ఠాగూర్‌కి రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్ అందజేశారు**



**గంగాధర, ఆగస్టు 16(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో సంప్రదాయం మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా, మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ గారు స్థాపించిన గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా సీడ్ గణపతి విగ్రహం ఆరోవ సంవత్సరం అవుతుంది. విగ్రహం లో సహజ మట్టి, కొబ్బరి, పొట్టు పొడి, చింత, వేప, స్థానిక చెట్లు పొదిగి ఉన్నాయి. గంగాధర కు చెందిన.ఉద్భావ్ ఠాగూర్ కి అందజేసిన. రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్ . వీరు మాట్లాడుతూ గ్రీన్ ఇండియా చాలెంజ్ పర్యావరణ చైతన్యానికి కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూనే ఉంది. వ్యక్తులు, సంఘాలు మరియు సంస్థలు వారి దైనందిన జీవితాల్లో స్థిరత్వాన్ని అలంకరించుకునేలా ప్రోత్సహిస్తుంది. ప్రతిష్టాత్మకమైన పండుగను పర్యావరణ పునరుద్ధరణకు అవకాశంగా మార్చడం ద్వారా, సీడ్ గణేశ చొరవ ఆశ యొక్క దీపస్తంభంగా నిలుస్తుంది.భవిష్యత్ తరాల కోసం మన గ్రహాన్ని సంరక్షించాలనే గొప్ప లక్ష్యంతో పర్యావరణాన్ని , భక్తిని ఏకం చేస్తుంది.అన్నారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్ చెప్యాల రాజేశ్వర్ రావు ఠాగూర్ అవినాష్ పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా సమాచార హక్కుల చట్టం సాధన కమిటీ ఇన్చార్జిగా కొప్పుల వెంకటేష్



**గంగాధర, ఆగస్టు 16(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ గా కొప్పుల వెంకటేష్ ను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా కొప్పుల వెంకటేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పై ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సమాచార హక్కు చట్టం గురించి అవగాహన అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి పాల్పడుతూ ప్రజలను ఇబ్బంది పెడుతున్న అధికారులపై చట్ట రీత్యా పోరాటానికి సిద్ధంగా ఉంటామని ప్రజలకు అందుబాటులో ఉంటూ అవగాహన కల్పిస్తామని చెప్పారు ఈ సందర్భంగా ఈ అవకాశం కల్పించిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,నా నియమకానికి సహకరించినటువంటి హనుమకొండ జిల్లా అధ్యక్షులు విజయకుమార్, హనుమకొండ జిల్లా కార్యదర్శి కొంగంటి రాజ్ కుమార్ నాయొక్క ప్రత్యేక ధన్యవాదాలు.

## జేడీ మల్లంపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు ఆర్థిక సాయం



**ములుగు ఆగస్టు 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** జేడీ మల్లంపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యుడు తూర్పాటి మధు గారి తల్లిగారు తూర్పాటి సమ్మక్క గారు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు గారి ఆదేశాల మేరకు, మండల పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ గారు మధు గారి కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పాలెపు శ్రీనివాస్ మాట్లాడుతూ "పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుంది. కష్టకాలంలో ప్రతి కార్యకర్తకు తోడ్పాటు అందించడం మా ధ్యేయం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ చిదర సంతోష్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి రేణుకుంట్ల సురేష్, కట్ల గణపతి, సారయ్య, జిల్లా యూత్ వింగ్ చోటు మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న కానిస్టేబుల్ నాగరాజు



**ములుగు న్యూస్ ఆగస్టు 16(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కేంద్రంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ములుగు జిల్లా సిసిఎస్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నాగరాజు పోలీసు విభాగంలో ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో చూపిన కృషి, క్రమశిక్షణ, సేవాభావం పట్ల ఉన్న అంకితభావాన్ని గుర్తించి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఈ గౌరవాన్ని ప్రదానం చేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, ప్రజల భద్రత, చట్ట సువ్యవస్థ కాపాడటంలో ఎల్లప్పుడూ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను గుర్తు చేస్తోందని తెలిపారు. సహచరుల మద్దతు, ఉన్నతాధికారుల ప్రోత్సాహమే ఈ గుర్తింపుకు కారణమని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# వరంగల్ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటాం

**● సమస్యలపై నేరుగా సంప్రదించవచ్చు, ఎలాంటి పైరవీలు అవసరం లేదు: రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**



**హన్మకొండ ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ ప్రజలకు ఎల్ల వేళలా అండగా ఉంటామని అటవీ పర్యావరణ, దేవా దాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను నేరుగా స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటి కప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ ప్రజలు ఏ సమస్య ఉన్న ఎవరి వద్దకు వెళ్లి పైరవీలు చేయవలసిన అవసరం లేదని నిరభ్యం తరంగా తనను సంప్రదించ వచ్చని తెలిపారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. వరంగల్ తూర్పు నియోజక వర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే మా లక్ష్యం అని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు భారీవర్ష సూచన కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏలాంటి ఆపద సమయం లోనైనా కొండా దంపతుల ఇంటి తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని, కార్యకర్తలను, నాయకులను కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకొని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని ఈ సందర్భంగా తెలియ జేశారు.

## జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా డాక్టర్ అరుణ్ కుమార్



**హన్మకొండ ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మినిస్టర్ కొండా సురేఖ హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ సబరిష్, డిఎంహెచ్ఓ, డా.. అప్పయ్య, పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో అత్యున్నత సర్వీసులు అందించిన ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా సన్మానించింది. ఇందుకు గాను కమలాపూర్ మండలం కానిపర్తి పల్లె దవఖాన -ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ అరుణ్ కుమార్ సేవలను, హెల్త్ క్యాంపులు, కమ్యూని కబుల్ నాన్ కమ్యూని కబుల్ వ్యాధుల గురించి స్క్రీనింగ్ అవగాహన, కార్యక్రమాలను నిర్వర్తించి అత్యుత్తమ సర్వీసులను ఇచ్చినందుకుగాను కలెక్టర్ మరియు డీఎంహెచ్ఓ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది.

## గంజాయి స్మగ్లర్స్ నలుగురు అరెస్ట్




**హన్మకొండ ఆగస్టు 16(పిసిడబ్ల్యు న్యూస్):** హన్మకొండ పోలీసులు మరియు తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ డ్రగ్స్ కంట్రోల్ టీం వారి ఆద్వర్యంలో శుక్రవారం ఉదయం హన్మకొండ లోని కుమార్పల్లి సెంట్. జోసెఫ్ హై స్కూల్ దగ్గరలో ఉన్న నలుగురు వ్యక్తులు ఎండు గంజాయి కలిగి ఉన్నారని నమ్మదగిన సమాచారం రాగా టిఎస్ఎన్ఎబి సి ఐ శ్రీకాంత్ మరియు యస్.ఐ. సి హెచ్. పరశు రాములు తమ సిబ్బందితో వెళ్లే సరికి నలుగురు వ్యక్తులు మహీంద్రా XUV కారులో గంజాయిని తరలిస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని వారి నుండి 25 కిలోల 800 గ్రాముల ఎండు గంజాయి, ఐదు సెల్ ఫోన్స్ లు, XUV మహేంద్ర గల కారు మరియు వారు ప్యాకింగ్ చేసే కవర్లు స్వాధీనం చేసుకొని ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి పోలీస్ స్టేషన్ కు తీసుక రాగా హన్మకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివ కుమార్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినారు. ఈ నలుగురిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ పంపడమైంది. **ఇందులో కరీంనగర్ టౌన్ కి చెందిన ముగ్గురు నేరస్తులు** 1) యండి. ఫైజాన్, తండ్రి: మున్నీర్ వలి, వయస్సు: 25 సం ..లు 2) ఎస్ డి. అన్సార్, తండ్రి. యూసుఫ్, వయస్సు: 24 సం..లు 3) యం డి. అర్బాస్, తండ్రి అన్సార్, వయస్సు: 24 సం..లు, కలిసి ఆంధ్ర ప్రదేశ్ ఒరిస్సా బార్డర్ నుండి ఇట్టి గంజాయిని బాలు అనే వ్యక్తి వద్ద నుండి తీసుకు వచ్చి ఇక్కడ హనుమకొండ లోని కుమార్ పల్లికి చెందిన నిందితుడు 4) అర్షద్ అలీ ఖాన్, తండ్రి లాయక్ అలీ ఖాన్, వయస్సు: 37 సం..లు, ఇంట్లో ప్లాన్ ప్రకారం దాచి అవసరమైన వాళ్లకి అమ్ముదామనే ఉద్దేశంతో శుక్రవారం గంజాయిని వెహికల్ లో తీసుకెళ్తుండగా పోలీసు వారికి పట్టుబడ్డారు ఈ సందర్భంగా హన్మకొండ ఏసీపీ నరసింహ రావు యువతను ఉద్దేశించి ఇలాంటి వ్యసనాలకు అలవాటు పడితే అనారోగ్యంతో పాటు కట కటాల పాలై జీవితం సర్వ నాశన మవుతుందని, చదివిన చదువు వ్యర్థం అవుతుందని అన్నారు. అలాగే గంజాయిని అమ్ముతున్న వారి, త్రాగుతున్న వారి వివరాలు తెలిసినచో పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఇస్నపూర్ నూతన కమిటి ఎన్నిక.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం ఇస్నపూర్ గ్రామం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన గంపల శామ్యూల్ ,ఉపాధ్యక్షుడు డప్పు విజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి డప్పు పవన్ కళ్యాణ్,క్యాషియర్ ఎర్రోళ్ల రవి కుమార్, కో ఆర్డినేటర్ బండ సతీష్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ కార్యవర్గంలో మన ఇస్నాపూర్ అంబేద్కర్ యువజన సంఘం మరింత అభివృద్ధి చేస్తారని ఆశిస్తు ఈ నూతన కమిటీ ఏర్పాటుకు కృషి చేసిన మన సంఘం పెద్దలకు,తోటి యువకులకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల పరామర్శ





**చిట్యాల,ఆగస్టు 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్ర ఆంధ్రప్రభ రిపోర్టర్ బుర్ర చక్రపాణి, మరియు హోంగార్డు బుర్ర దేవేందర్ గార్లతండ్రి గారు కీ శే బుర్ర రాజయ్య గారు ఈరోజు తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించగా వారి పార్థివదేహానికి పూలమాలతో నివాళి అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్న చిట్యాల మండల మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ యాదవ్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ గారు పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి గారు వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ యూత్ మండల ప్రెసిడెంట్ థౌటం నవీన్ కేటీఆర్ సేన మండల ప్రెసిడెంట్ మురాహరి తిరుపతి మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్ నాయకులు చిలుమల రమణ చారి పెరుమాండ్ల రవీందర్ గుండు నగేష్ తదితరులు పాల్గొన్నారు

## దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సందర్శించిన శాసనసభ్యులు లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ,ఆగస్టు 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** అడవిదేవులపల్లి మండలంలో నిర్మిస్తున్న దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రాజెక్టు పరిసరాలు పరిశీలించారు.అకాల వర్షాల కారణంగా ప్రాజెక్ట్ నీటిలో మునిగిపోవడంతో త్వరితగతిన నీటిని తొలగించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రం అందుకున్న గణేష్

**దంతాలపల్లి ఆగస్టు 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ గణేష్ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచందర్ నాయక్ చేతుల మీదుగాఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది



# కార్మికుల ఐక్యత ద్వారానే హక్కుల సాధన...

**● డక్కన్ ఆటో యజమాన్యం కార్మిల సమస్యలు పరిష్కరించాలి ● డక్కన్ ఆటో పరిశ్రమలో సిఐటియు జెండా.**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిన్నారం మండలంలోని కొడకంచి గ్రామం వద్దగల దక్కన్ ఆటో పరిశ్రమ వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి మల్లేష్ మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ సిఐటియు దారనే కార్మికుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు,దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సంఘం సిఐటియు అని ఆయన అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు,



సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలకు సిద్ధపడతామని ఆయన అన్నారు. కార్మికులందరూ ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు, ఐక్యత వలన ఏదైనా సాధ్యమవుతుందని ఆయన అన్నారు, అనేక హక్కులు కూడా సిఐటియు సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ పరిశ్రమలో చాలా



సమస్యలు ఉన్నాయని యజమాన్యం చర్చలకు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు, పరిశ్రమ యజమానులు లాభాలు మాత్రమే చూసుకోకూడదని కార్మికుల వెల్ఫేర్ కూడా చూడాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మరియు సిఐటి జిల్లా కోశాధికారి కే రాజయ్య పార్కర్ కార్యదర్శి పోచయ్య పరిశ్రమ యూనియన్ నాయకులు శ్రీనివాస్ నవీను తుకారాము, రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్‌డిఆర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో కాలుష్యరహిత పటాన్ చెరువుకై 2కె రన్

**● 22కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్‌డిఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ ● ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు పట్టణంలో ఎక్కడ చూసినా గాలి, నీరు, వాతావరణం కాలుష్యం అవుతుందని భావించి ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ 2కి రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలనే సదుద్దేశ్యంతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీలకు చెందిన ప్రజలు,కార్యకర్తలు, నాయకులు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన పటాన్ చెరువు చరిత్ర విశిష్టత గురించి తెలియచేశారు. అలాగే పటాన్ చెరువు లో ఉన్న కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ప్రభుత్వాలు రింగ్ రోడ్డు వెలుపలకు మార్చాలనే కృత నిశ్చయాన్ని మరిచిపోవడం వల్ల ఇంకా డెబ్బై శాతం పరిశ్రమలు పటాన్ చెరువు పరిసరాల్లోనే ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా వాటిని ఇక్కడినుండి తరలించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి 2k రన్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ





పటాన్ చెరువు అంటేనే ఒక మినీ ఇండియా అని, దేశంలో ఉన్న ఇరవై ఎనిమిది రాష్ట్రాల ప్రజలు ఇక్కడికి వచ్చి చిన్న చితక ఉద్యోగాల నుండి, పెద్ద పెద్ద వ్యాపారాల వరకు అనేక విధాలుగా జీవనోపాధి పొందుతున్నారు. అలాంటి వారికి స్థానిక ప్రజలు సహకరించాలని అన్నారు. ప్రజల ఆరోగ్య నిమిత్తం ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్, వారి బృందాన్ని అభినందించారు. అలాగే ఇక్కడికి వచ్చి ఏదో పరుగెత్తి, ఫోటోలు తీసుకున్నామని కాకుండా ప్రతిరోజు ఉదయం ఐదు గంటలకు నిద్రమెల్కొని వ్యాయామం చేయాలని సూచించారు. ఆరోగ్యంతో ఉన్నవారే ధనవంతులని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మధు సూదన్,అందరి అశోక్, పోచారం కృష్ణ, ఆంజనేయులు, శాంతినగర్ అసోసియేషన్ అధ్యక్షులు అంజి రెడ్డి, పాల్గొన్న వారందరికీ ధ్రువపత్రాలు, మొక్కల నాటేందుకు మొక్కలు అందజేశారు. చిన్నారులు పర్యావరణంపై నినాదాలు చేస్తూ పాదయాత్రలో చురుకుగా పాల్గొన్నారు. చివరగా, ప్రిథ్వీరాజ్ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఫౌండేషన్ సభ్యులు, పెద్ద ఎత్తున ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరువు నుంచి దౌల్తాబాద్ వెళ్ళే కొత్త రహదారి కోసం నిరాహార దీక్ష చేపట్టిన సిపిఎమ్ పార్టీ







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నుండి ఇంద్రేశం మీదుగా దౌల్తాబాద్ వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పట్ల జిల్లా అధికార యంత్రాంగం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని సిపిఎం పార్టీ పటాన్చెరు డివిజన్ కార్యదర్శి బి నాగేశ్వరరావు అన్నారు. నేడు ఇంద్రేశం రోడ్డు కు గుంతలు పడిన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని, నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరణ చేయాలని నిరాహార దీక్షలను సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వాజీదలి, పాండురంగారెడ్డి గార్లు నిరాహార దీక్షలో కూర్చుంటున్నవారికి పూలమాలలు వేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి బి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు పాండురంగారెడ్డిలు మాట్లాడుతూ ఇంద్రేశం ప్రాంతం కాలనీలు అపార్ట్మెంట్లు వ్యక్తిగత ఇండ్లతో వేగంగా అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. సిటిజన్ కాలనీ, సాయి కాలనీ, రాయల్, మహదేవపురం, పిఎన్ఆర్ టౌన్షిప్, జర్నలిస్ట్ కాలనీ, నవ్య ,ఆనంద్ సాయి నగర్, కాలనీలతో వేగంగా అభివృద్ధి చెందుతున్నదని అన్నారు, ఈ ప్రాంత ప్రజానీకానికి మౌలిక సదుపాయాలను కల్పించడంలో జిల్లా అధికార యంత్రం పూర్తిగా విఫలమయిందని అన్నారు. అయినవోలు పెద్దకంచెర్ల చిన్నకంజాల రామేశ్వరం మండ బచ్చిగూడెం, శివానగర్ రాళ్లకత్వ ఇతర సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేస్తున్నారని అన్నారు. కానీ ఈ రోడ్డు మీదుగా ప్రయాణం చేయాలంటే ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. భారీ నుంచి అతి భారీ వాహనాలు ఇసుక కంకర స్టీల్ తీసుకెళ్లేందుకు అరబిందో తత్వ, మరియు కంకర క్రషర్లకు సప్లై చేస్తున్నారని అన్నారు. దీనివలన రోడ్డు పూర్తిగా దెబ్బతిని వాహనాలు ప్రమాదాల గురయ్యి అందులో ప్రయాణించే ప్రజానీకం అనేక ఆందోళనకు గురి అవుతున్నారు అని అన్నారు. కోటి 60 లక్షల రూపాయల ప్రతిపాదనలు పంపి ఈ రోడ్డు అభివృద్ధి కోసం టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు రావడంలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ ప్రాంతం మీదుగానే వ్యాపారాలు నడుస్తున్నాయని అన్నారు. ఇంద్రేశం రోడ్డు సమస్యను పట్టించుకోవడంలో ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీలు పూర్తిగా విఫలమవుతున్నారు అని అన్నారు. రోడ్లు, రహదారుల అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న ఈ ప్రాంతానికి వచ్చింది నిధులు వచ్చింది శూన్యమే అని అన్నారు. గుంతల మయమైన రోడ్డులో ప్రయాణం చేయాలంటే గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతుందని అన్నారు. ఈ యొక్క సమస్య పరిష్కారం కోసం రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులను, జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసి సమస్యను పరిష్కారం దిశగా తీసుకెళ్తామని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం ఇంద్రేశం నుండి దౌల్తాబాద్ వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అలుగు లైన్లో రోడ్డుగా విస్తరణ చేయాలని డిమాండ్ చేస్తున్నాము .లేని పక్షంలోపల ఈ ప్రాంత ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని జిల్లా అధికార యంత్రం గాని తీవ్రంగా హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పటాన్చెరు ఏరియా కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి, వజిదలి, మూర్తి, జి సురేష్ కుమార్, ఎస్ సురేష్ కుమార్, నర్సింగ్ రావు, రమేష్, సతీష్, భూపాల్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

# మాదిగ ఉద్యోగుల సమస్యలే ప్రధానము

### ఎం ఈ ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ బోడ్డు దయాకర్..

**భూపాలపల్లి, ఆగస్టు16(పిసిడబ్ల్యూ న్యూస్):** మాదిగ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే మాదిగ ఉద్యోగుల సంఘ ప్రధాన లక్ష్యమని తేజస్వి గాంధీ కాలేజీ భూపాలపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలోఎమ్మార్పీఎస్ పోలిట్ బ్యూరో సభ్యులు మరియు ఎంఈఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి బొడ్డు దయాకర్ తెలిపారు.. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్మాణమైన మాదిగ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షులుగా అరిశం స్వామిమాదిగ ప్రధాన కార్యదర్శి గా శనిగరపు భద్రయ్యమాదిగను కోశాధికారిగా మోరె కుమార స్వామి నీ నియామకం చేయనైనది .బొడ్డు దయాకర్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో విజయాలను చవి చూసినారని సమాజంలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు వారు ఎంతో మేలు చేసినారని వారి ఆధ్వర్యంలో ఏర్పడినదే మాదిగ ఉద్యోగుల సంఘమని





మాదిగ ఉద్యోగుల ప్రయోజనాలె ముఖ్యమని మాదిగ ఉద్యోగులకు ఆనాటి ముఖ్యమంత్రి దామోదరసంజీవయ్య ఉద్యోగుల రిజర్వేషన్లు ప్రమోషన్లులో రిజర్వేషన్లు అమలు చేయుటకు ప్రయత్నించగా అప్పటి ప్రభుత్వ ఉత్తర్వును ఆపి ఆనాడు ఆయనను పదవి నుండి కూడా తీసేసినారు మరి ఈరోజు మాదిగలకు జరుగుతున్న అన్యాయాలను ఎరిగి మందకృష్ణ మాదిగ మన గురించి ఎన్నో పోరాటాలు చేస్తున్నారని వారు తెలిపారు ఉద్యోగుల ఐక్యత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందనిమాదిగఉద్యోగస్తులందరూ సంఘములో చేరి బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని వారు తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకం వికలాంగులకు పెన్షన్ వృద్ధుల పెన్షన్ సాధించిన ఘనత మందకృష్ణ మాదిగ అని ఆయన అన్నారు. మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం మన అదృష్టమని వారి యొక్క పోరాటపటిమను గుర్తించి సమాజానికి సేవ చేసిన విధానాన్ని చూసి కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇవ్వడము హర్షనీయమని వారు అన్నారు.అధ్యక్షులు స్వామి మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లిమాదిగఉద్యోగస్తులందరూ సంగా అభివృద్ధికి పాటుపడాలని తమ యొక్క సమస్యలను సంఘము దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి మార్గము ఆలోచిస్తామని ఎవరు ఇబ్బందులు పడవలసిన అవసరం లేదని మన యొక్క సమస్యలే ప్రధానమని మీరే సంఘానికి పిల్లర్స్ అనివారుఅన్నారు మా మీద నమ్మకం ఉంచి పదవిని ఇచ్చినందులకు దీనికి సహకరించిన మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారుసంఘ నిర్మాణ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్త ప్రభాకర్ మాదిగ మంద రాజు మాదిగ,మెడికల్ ఆఫీసర్ తిక్క వినోద్ కుమార్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు పులాల సాంబయ్య మాదిగ ఉప్పులేటి కృష్ణమూర్తి మాదిగ పాల్గొన్నారు



# ఉత్తమ అవార్డులు అందుకున్న పోలీస్ అధికారులు

**చిట్యాల,ఆగస్టు16(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల.టేకుమట్ల మొగుళ్ళపల్లి. మండలాల్లో ఉత్తమ సేవలు అందించిన సిఐ మల్లేష్ మరియు చిట్యాలలో ఎస్సై శ్రావణ్ కుమార్ గార్లకు ఉత్తమ సేవలు అందించిన వారికి 75వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో. రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్. ఎస్పీ కిరణ్ కరే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గార్ల చేతుల మీదుగా భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో ఉత్తమ అవార్డులు అందుకున్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం



**మహబూబాబాద్ జిల్లా ఆగస్టు16(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణకు గర్వకారణమైన మహనీయుడు. 17వ శతాబ్దంలో సామాన్య ప్రజల హక్కుల కోసం మొఘల్ అరాచకానికి వ్యతిరేకంగా స్వరాజ్యాన్ని స్థాపించిన గొప్ప నాయకుడు. పేదలు, రైతులు, కూలీలు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల కోసం పోరాడిన విప్లవయోధుడు.ఈ విగ్రహం కేవలం రాయి కాదు, మన చరిత్రకు సాక్ష్యం, మన భవిష్యత్తుకు ప్రేరణ" అని తెలిపారు.ఇలాంటి మహనీయుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం తన పక్షాన గర్వకారణమని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిరునగరి తృష్ణకు డా. ఏ. పి. జె. అబ్దుల్ కలాం సేవా రత్న జాతీయ అవార్డు ప్రదానం

**• 79వ స్వతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా తిరునగరి తృష్ణ కు కళా భారతి సిటీ కల్చరల్ సెంటర్ హైదరాబాద్ లో ఘన సన్మానం • అతి చిన్న వయసు లో విమెన్ ఇంట్రెప్రెనేర్ గా కె. ఎల్. యూనివర్సిటీ బి. సి. ఎ. ఫైనల్ ఇయర్ విద్యార్థిని తిరునగరి తృష్ణ**

**హైదరాబాద్,ఆగస్టు16(పి.సి.డబ్ల్యూ న్యూస్):** తిరునగరి తృష్ణ కె ఎల్ యూనివర్సిటీ అజీజ్ నగర్ లో బి సి ఏ ఫైనల్ ఇయర్ చదువుతూ ఒక గొప్ప ఆవిష్కరణ చేసింది. అదే ఓహో 369 హెల్త్ కార్డ్ తృష్ణ కని పెట్టిన హెల్త్ కార్డ్ నేటి సమాజం లో ముఖ్యంగా యువత ప్రాణాలను కాపాడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు.ప్రస్తుతం నిత్యం మన కళ్ళముందు జరిగే ప్రమాదాలు మెడికల్ ఎర్రర్ డెత్ లు, ఆకస్మిక గుండె నొప్పి వచ్చినప్పుడు సకాలంలో వైద్యం అందడం లో ఆలస్యం జరిగి ప్రతి సంవత్సరం లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇందుకు కారణం ఒక్కటే ఆలస్యం నిర్లక్ష్యం నిజం చెప్పాలంటేప్రమాదం జరిగినప్పుడు ఆ ప్రదేశానికి అంబులెన్సు రావడానికి కనీసం 20 నుండి 30




నిముషాలు పడుతుంది. అంబులెన్సు లో దగ్గరలోని హాస్పిటల్ కి చేరడానికి 20 నిముషాలు పడుతుంది. బ్లడ్ గ్రూప్ తెలుసుకోడానికి 15 నిముషాలు పడుతుంది. తరువాత మెడికల్ ట్రీట్మెంట్ కోసం మెడికల్ రియాక్షన్స్ తెలుసుకోడానికి కనీసం రెండు గంటలు పడుతుంది. పెషేంట్ కి పూర్తి ట్రీట్మెంట్ అందడానికి 3 నుండి 4 గంటల సమయం పడుతుంది. అంత సేపు పేషంట్ బ్రతకడం కేవలం దైవాధీనం మాత్రమే.కాని ఇప్పుడు తిరునగరి తృష్ణ ఆవిష్కరించిన ఓహో 369 హెల్త్ కార్డ్ పెషేంట్ దగ్గర ఉంటే అందులో సదరు వ్యక్తి హెల్త్ డేటా ం బ్లడ్ గ్రూప్ ం మెడికల్ ప్రాబ్లమ్స్ ం మెడిసిన్ రియాక్షన్స్ ఒక్క క్లిక్ తో మెడికల్ స్కాన్ చేసి కేవలం 45 నిమిషాలలో ప్రాణాలను కాపాడవచ్చు మెడికల్ ఎర్రర్ డెత్స్ ఇన్ ఇండియా ఎవెరీ ఇయర్ అని గూగుల్ సెర్చ్ చేస్తే 50.20 మిలియన్ యాభై లక్షల ఇరవై వేలు మరణాలు హార్వార్డ్ యూనివర్సిటీ నివేదికలుఇక ఆక్సిడెంట్ మరణాలు లెక్కకి మించి జరుగుతున్నాయి, ఈ సందర్భంగా మనం ఫౌండేషన్ అప్రూవ్డ్ బై నీతి అయోగ్ గవర్నమెంట్ అఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ డాక్టర్ కె. చక్రవర్తి మాట్లాడుతూ 79వ స్వతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా తిరునగరి తృష్ణ ని సత్కరించడం మేము గౌరవం గా భావిస్తున్నాము అన్నారు. ఇంత చిన్న వయసు లో ఓహో 369 లైఫ్ సేఫ్టీ కార్డ్ ని సృష్టించిన తిరునగరి తృష్ణ అభివృద్ధికి, నైపుణ్యానికి ఇది ఒక చక్కని గుర్తింపు అన్నారు. నేటి యువతే రేపటి శాస్త్రవేత్తలు భవిష్యత్ తరాలకి వెలుగు రేఖలు. ప్రతి విద్యా సంస్థ లో తృష్ణ లాంటి విద్యార్థులకు వారి వారి తల్లి దండ్రులు, కాలేజీ యాజమాన్యం ప్రోత్సహం చూపించాలి అప్పుడే దేశ పురోగతి జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు.



Manam Foundation
APPROVED BY NITI AAYOG GOVERNMENT OF INDIA
AN ISO 9001-2015 CERTIFIED ORGANIZATION
PRESENTS
On the occasion of 15 August 2025. 79 Independence day Celebration.
Dr A.P.J. ABDUL KALAM SEVA RATNA NATIONAL AWARD - 2025
THIS CERTIFICATE IS PROUDLY PRESENTED TO
THRUSHNA THIRUNAGARI
B C A 3rd year
K L UNIVERSITY AZIZ NAGAR
In Recognition of the excellent and inspirational achievements with special skills. Its our honour to falicitate On the occasion of 15 August 2025. 79 Independence day Celebration. With best regards We present the
Dr. A.P.J. ABDUL KALAM SEVA RATNA NATIONAL AWARD.2025
Appreciation of your progress and expertise in your field.
Hoping to reach a higher level in the future.
Venue : KALABHARATHI CITY CULTURAL CENTERS
11-101, ASA, RTC X ROAD, OPP: HOTEL SANGAM, HYDERABAD 20, Telangana.
Date : 14 August 2025. Time : 9am to 9pm
Dr.K.CHAKRAVARTHI
ADVOCATE
Founder & National Chairman
Manam Foundation
Proddatur - 516360, YSR Kadapa District, Andhrapradesh, INDIA.
ISO 9001:2015 CERTIFIED

# బడ్డీకొట్టు వెనుక బడా స్కెచ్....

**• తాత్కాలింగా ఉంటామంటూ కాళ్ళావేళ్లా • అవసరానికి కాళీ చేయమంటే బెదిరింపులు, డబ్బుల డిమాండ్ • నగరంలో కొంత మంది కేటుగాళ్ల దందా**

**ఖమ్మం, ఆగస్టు 16 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** నగరంలో కాళీగా ఉన్న స్థలాలను గుర్తించి కొందరు కేటుగాళ్లు భారీ దందాలకు తెరలేపుతున్నారు. నరగంలో ఖాళీ స్థలాలను ఎంపిక చేసుకొని ముందుగా బడ్డీ కొట్లను ఏర్పాటు చేసుకొని యజమానులు వచ్చినప్పుడు కాళ్లావేళ్లాపడి మీ స్థలం శుభ్రంగా ఉంచుతామని, మీ స్థలానికి కాపలాగా ఉంటామని బ్రతుకుదెరువు, పిల్లల చదవు పేరు చెప్పి చిన్న బడ్డీకొట్టు ఏర్పాటు చేసుకుంటారు. ఆ కాళీ స్థలాల్లో పాన్షాపులు, లాండ్రి షాపులు, చిన్న చిన్న డబ్బాకొట్లు పెట్టుకొని దర్జాగా కాలం వెళ్ళదీస్తున్నారు. ఇలా కాలుపెట్టిన స్థలాల్లో కొంత మంది అసాంఘీక కార్యాకలాపాలకు కూడా పాల్పడుతున్నట్లు సమాచారం. ఇలా కొంతకాలం గడిచాక ఇదే పద్దతిలో




మరో చోటా పాగ వేస్తారు. మొదటి దాన్ని ఇతరులకు కిరాయిలకు ఇచ్చి ఇదే వ్యాపారంగా మలుచుకొని అసలు స్థల యజమానులను ఇబ్బందులకు గురిచేస్తు న్నారు. ఇదే పరిస్థితి ఖమ్మం నగరంలో పాగావేసిన కొంత మంది మాత్రం స్థలాన్ని కాళీ చేయాటనికి యజమానులకి చుక్కలు చూపిస్తున్నారు. సదరు యజమానికి విషయం తెలిసి లేదా స్థల యజమాని భవన నిర్మాణం చేద్దామన్న సమయంలో అసులు విషయం బైటపడుతుంది. వారు జీవనోపాదికోసం రాలేదని ఆ స్థలం కాళీ చేయాలంటే లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తుంటారు. లేని పక్షంలో నాన్బెయిలబుల్ కేసులు, ఏట్రాసిటి కేసులు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించారని వేదింపుల కేసులు పెడతామని దాడులకు సైతం దిగుతున్నారు. భరించలేక స్థల యజమాని పోలీస్, మున్సిపల్ అధికారులను ఆశ్రయించినా ఫలితం శూన్యం. పోలీస్ వారు సివిల్ కేసు అని మున్సిపల్ అధికారులు అది తమ పరిధిలోకి రాదని పక్కన పెడుతున్నారు. పొరపాటను ఏ అధికారి అయినా న్యాయం చేద్దామని ముందుకు వస్తే వారిపై ఉన్నాతాధికారులకు తప్పుడు సమాచరం ఇచ్చి కంప్లైంట్ చేయటం, కంప్లైంట్ చేసిన కాపీని కలెక్టర్, సియంఒ, గవర్నర్, ఆర్టీఐ అని అందరికి పంపించిన సదరు అధికారులను ఇబ్బందులకు గూరి చేస్తు న్నారు. అయినా సరై ఏ అధికారిపైన ఏంక్వైరీ నిమిత్తం ముందుకు వస్తే వారిని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ సమాచార హక్కు చట్టం, ప్రైవేట్ కేసులు వారు ఇవ్వలేని సమాచారం అడుగుతూ తగిన సమాచారం ఇవ్వలేదని సమాచార కమీషనర్, కోర్టులలో కేసులు వేస్తున్నారు. సంబంధిక అధికారులు చర్యలు చేపట్టి స్థల యజ మానులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

# కన్నయ్యల సందడి...







**హైదరాబాద్,ఆగస్టు16(పి.సి.డబ్ల్యూ న్యూస్):** కృష్ణాష్టమి లేదా జన్మాష్టమి లేదా గోకులాష్టమి ఇలా పేరు ఏదైనా జగన్నాటక సూత్రధారి అయిన శ్రీకృష్ణ భగవానుడు అవతరించిన రోజు అంటే ఓ సంబరం. ఎక్కడ చూసినా కీర్తనలు, కోలాటాలు, ఉట్టి కొట్టడాలు, అలంకరణలు, ప్రసాదాలు ఇలా చెప్పుకుంటూ పోతే శ్రీకృష్ణాష్టమ వేడుక గురించి మాటలు చాలవు. పట్టణాలు, నగరాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి రోజు చిన్న పిల్లల సందడి అంతా ఇంత కాదు. పలుచోట్ల చిన్నారులు కృష్ణుడు, గోపిక వేషధారణతో ఆకట్టుకుని ఆట పాటలతో సందడి చేశారు. ఇంట్లో చిన్న పిల్లలు ఉన్న వాళ్లు తమ బిడ్డలను కన్నయ్యలా అలంకరించి మురిసిపోయారు. నాగారంలో భవ్య, ప్రభాకర్ చారి కొడుకు, కూతురును అందంగా అలంకరించడంతో పాటు శ్రీ కృష్ణాష్టమి ప్రధాన్యతను వివరించారు. పిల్లలకు మన ఆచార, వ్యవహారాలను తెలియజేయండమే కాక వాటి పట్ల అనురక్తి కలిగించేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

# గాంధీ సైద్ధాంతిక శిక్షణ శిబిరంలో పాల్గొన్న డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్

**మహారాష్ట్ర ఆగస్టు 16 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మహారాష్ట్రలోని వార్ధా జిల్లా,సేవా గ్రామంలో మహాత్మా గాంధీ ఆశ్రమంలో సైదాంతిక శిక్షణ శిబిరాలలో తెలంగాణ ఉపసభాపతి డాక్టర్ రామచంద్రనాయక్ మరియు రాష్ట్ర నాయకులు డాక్టర్ పులి అనిల్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ గాంధీజీ ఆలోచనలు,ఆచరణ సిద్ధాంతాలు, గ్రామ స్వరాజ్యం,అహింస, సత్యాగ్రహం వంటి అంశాలపై విస్తృత చర్చలు జరిగాయి. శిబిరంలో పాల్గొన్న వారికి గాంధీ తత్వం ఆధారంగా సమాజ నిర్మాణానికి మార్గదర్శకాలు అందజేయబడ్డాయి. గాంధీ తత్వాన్ని అవలంబించడం ద్వారానే



శాంతి, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. తెలంగాణలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలను గాంధీ మార్గదర్శకాలతో మరింత బలోపేతం చేస్తాము" అని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా గాంధీ తత్వానికి అంకితమైన ప్రముఖులు,శిక్షణార్థులు ఈ శిబిర కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

# బహుజన చక్రవర్తి శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి విగ్రహ ఆవిష్కరణ

- కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్





**మహబూబాబాద్, ఆగస్టు 16 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జిల్లా కేంద్రంలోని కురవి గేట్ సమీపం లో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్నీ ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్ ,పార్లమెంట్ సభ్యులు, పోరిక బలరాం నాయక్ ,డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, లతో ఘనంగా ఆవిష్కరించారు.అనంతరం ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ...ఈ విగ్రహం కేవలం రాయి కాదు, మన చరిత్రకు సాక్ష్యం, మన భవిష్యత్తుకు ప్రేరణ వరంగల్ ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న ఒక ప్రజానాయకుడు,తెలంగాణ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 16వ శతాబ్దానికి చెందిన శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు. 20 కోటలను ఆక్రమించి గోల్కొండ కోట మీద బహుజన జండా ఎగరవేసి అతని జీవితం ధైర్యం, సాహసం మరియు ప్రజాసేవకు నిదర్శనంసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొఘలుల అరాచకాలకు వ్యతిరేకంగా గళమెత్తి, ఒక బలమైన రాయల రాజ్యం స్థాపించాడు. ఇతను మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొన్న మొదటి స్వతంత్ర భారతీయ నాయకుడిగా చరిత్రలో నిలిచారు.మొఘలుల నియమాలను ధిక్కరించి స్వతంత్ర పాలనకు నాంది పలికిన గొప్ప వ్యక్తి.ఆయన పేదవారికి, వెనుకబడిన తరగతులకు రక్షణ కలిగించడమే కాదు, వారి అభివృద్ధికి కూడా కృషి చేశారు. ప్రజలలో ధైర్యం నూరిపోసి, ప్రజాస్వామ్య విలువలు నిలబెట్టేందుకు శ్రమించారు.అతని సేవలు తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి గర్వకారణం.దొరలకు తలొగ్గని వీరుడు, ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ..సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారు కేవలం ఒక వ్యక్తి కాదు ఆయన విప్లవానికి ప్రతీక, దమనానికి వ్యతిరేకంగా గళమెత్తిన సింహస్వరం. చిన్నచిన్న రైతులు, కూలీలు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన ధైర్యవంతుడు. రాజుల ఆడంబరానికి, దొరల దోపిడీకి వ్యతిరేకంగా ప్రజల కోసం స్వరాజ్యాన్ని సృష్టించాలని కలగన్న మొదటి నాయకులలో ఒకరు...యన పోరాటం మనకు చెబుతోం ది అధికారం ఎప్పటికీ ప్రజలకే చెందాలి, దోపిడీ, అన్యాయం ఎక్కడ ఉన్నా దానికి ఎదురు నిలబడాలి. అనే చాటి చెప్పిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ఇలాంటి మహోన్నతమైన వ్యక్తి విగ్రహాన్ని నా చేతుల మీదుగా ఆవిష్కరించడం నా జన్మ ధన్యం..గౌడ కులస్థుల పోరాట పటిమను చూపిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని మన జిల్లా కేంద్రంలో .గౌడ కులస్థులు అందరూ ఏకమై నేడు ఈ పోరాట యోధుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి విగ్రహ ఆవిష్కరణకు ఎంతో కృషి చేశారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్రావు, టిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు కవిత ,జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణులు కాదు భలే కృష్ణులు..

- అలరించిన కృష్ణయ్యలు, గోపమ్మలు..
- షాద్ నగర్ బాలగోపకుల సమితి ఆధ్వర్యంలో సందడిగా కార్యక్రమం..
- ఏటా నిర్వహిస్తున్న బిజేపీ నేత శ్రీవర్ధన్ రెడ్డి
- ముఖ్య అతిథులుగా అందె బాబయ్య, డాక్టర్ చందూలాల్ రాథోడ్, డాక్టర్ అనురాగ్ రెడ్డి
- చిన్నారులకు బహుమతుల ప్రధానం









**షాద్ నగర్, ఆగస్టు16(పి.సి.డబ్ల్యూ న్యూస్):** చక్కనైన పంచ కట్టు కట్టి.. తలపై కిరీటం పెట్టి.. చేతిలో వేణువుతో అలరించే కృష్ణయ్యలు.. చూడ చక్కని పరికిణీలలో, సంప్రదాయం ఉట్టిపడేలా చిన్నారి గోపమ్మలు అలరించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేళ భక్తులకు ఆనందాన్ని పంచారు. బిజెపి రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న బాలగోకుల సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ వేషధారణ పోటీలను శనివారం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర నాయకుడు అందే బాబయ్య, డాక్టర్ చందులాల్ రాథోడ్, డాక్టర్ అనురాగ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో కళాకారులు టీవీ రంగయ్య, నీరజ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. తమ వేషధారణలతో అలరించిన చిన్నారులకు బహుమతులు పంపిణీ చేశారు. మరోవైపు తల్లిదండ్రులు తమ పిల్లలను శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో చూసి ఆనందించారు. **యశోదమ్మలా ప్రేమతో.. క్రమశిక్షణతో..** ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్యక్రమ నిర్వాహకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణను చిన్నతనంలో తల్లి యశోద పెంచినట్లు ప్రేమతో పెంచాలని, అదేవిధంగా తప్పు చేసినప్పుడు క్రమశిక్షణతో ముందుకు నడపాలని అన్నారు. పిల్లలకు మంచి చెడు చిన్నతనం నుంచే బోధించి వారిని క్రమమైన మార్గంలో పెట్టాలన్నారు. ప్రతి తల్లి తమ పిల్లలను ధర్మ పరిరక్షణకు పాటుపడేలా చక్కని ఆధ్యాత్మిక పురాణ ఇతిహాసాల కథలు చెప్పి ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు. శ్రీకృష్ణ పరమాత్ముడు తల్లి అలా పెంచడం వల్లనే ఆ రోజున న్యాయం ధర్మం వైపు నిలబడి భారతంలో పాండవులకు విజయాన్ని అందజేశాడని, ఇలాంటి విషయాలు పిల్లలకు చెప్పాలని కోరారు. మరో నేత అందే బాబయ్య మాట్లాడుతూ.. ధర్మరక్షణ కోసం చిన్నతనం నుండి చిన్నారులను మానసికంగా సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సోదరుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి చిన్నారులకు బాల గోకుల సమితి ద్వారా గతం మూడేళ్లుగా శ్రీకృష్ణుడి వేషధారణ పోటీలు పెట్టి వారిని ఆధ్యాత్మికంగా ధర్మం వైపు నడిచే విధంగా చిన్నప్పటినుండే కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రోత్సహించడం గొప్ప విషయం అని అభినందించారు. డాక్టర్ చందులాల్ మాట్లాడుతూ పిల్లలను ఆరోగ్యంగా పెంచాలని, చిన్నప్పటినుంచి మత్తుపదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి చెప్పి వాటికి దూరంగా ఉంచాలని సూచించారు. మొక్కై వంగనిది మానై వంగదని చిన్నతనంలో పిల్లలను నిర్లక్ష్యం చేస్తే ఆ తర్వాత పరిణామాలు అనుభవించవలసి వస్తుందని పేర్కొన్నారు. డాక్టర్ అనురాగ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు పాలు ,వెన్న, నెయ్యి ఇలాంటివి తాగించడం వల్లనే ఆరోగ్యంగా ఉన్నాడని, ఇది పోషకాహారానికి ఉండే ప్రాధాన్యతను చెప్తుందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు పాలు వెన్న లాంటి పోషకాహారాల గురించి వాటి ప్రాధాన్య గురించి వివరించి తినిపించాలని, నేటి నాసిరకం ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. **విద్యార్థులకు బహుమతులు..** ఈ సందర్భంగా కృష్ణుడు, గోపమ్మల వేషధారణలతో అలరించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. శ్రీకృష్ణ వేషధారణలో ప్రథమ బహుమతికి అద్విత్, ద్వితీయ బహుమతికి వైష్ణవ్ రెడ్డి, తృతీయ బహుమతికి రాదేష్ ఎంపిక కాగా, గోపికల విభాగంలో ప్రథమ బహుమతికి అక్షర, ద్వితీయ బహుమతికి దీవిక్ష, తృతీయ బహుమతికి చరిత్ర ఎంపికయ్యారు. వీరికి నగదు పురస్కారాలను అందజేశారు.అందే బాబయ్య, డాక్టర్ చందులాల్ రాథోడ్ డాక్టర్ అనురాగ్ రెడ్డి బిజెపి నాయకులు వెంకటేష్ గుప్తా న్యాయనేతలు టివి రంగయ్య నీరజ డాక్టర్ విజయకుమార్ బాల గోకుల సమితి సభ్యులు స్వాతి రెడ్డి మల్చాల మురళి వంశీకృష్ణ అశోక్ విజయ్ గజ్జల ప్రవీణ్ బోయ కురుమయ్య చెట్ల వెంకటేష్ మఠం రుషికేష్ సాయి గుడాల రమేష్ స్వాతి స్వప్న కీర్తి రాము భూషణ్ పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికులకు ఆరోగ్య,ఉద్యోగ భద్రత కల్పించాలి

- కార్మికుల సంరక్షణ సిఐటియు లక్ష్యం
- సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం
- సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ

## కార్మికులకు గుర్తింపు కార్డుల వితరణ

**రామన్నపేట ఆగస్టు16(పి.సి.డబ్ల్యూ న్యూస్):** కార్మికుల శ్రేయసే లక్ష్యంగా సిఐటియు పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జిల్లా పంచాయతీ అధికారి చొరవతో ప్రభుత్వం ద్వారా జారీ చేసిన గుర్తింపు కార్డులను శనివారం ఆయన మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డు జారీ చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని కాకుండా రంగాల వారీగా విధులు నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వృత్తిలో ఉండి చనిపోయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ కల్పించాలి. వయోభారంతో పని చేస్తున్నటువంటి పారిశుద్ధ్య కార్మికుల స్థానంలో వారి వారసులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ లో పేర్లు లేని కార్మికులకు గత 8 నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారు వారికి వెంటనే వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీలో పని చేసే ప్రతి ఒక్క కార్మికునికి ఉద్యోగ,ఆరోగ్య భద్రత కల్పించాలని, హెల్త్ కార్డును జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగే సోములు, జిల్లా కమిటీ సభ్యులు బొద్దుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం, మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్య, మండల మహిళా కోకన్వీనర్ మంచాల రేణుక, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు బూడిద ముత్తయ్య,కాడ యాదమ్మ, గోగు మహేష్, ఉప్పునూతల నర్సింహా, పాల్గొన్నారు.

# పెద్దనాగరంలో పొలం బాట కార్యక్రమం

- మండల ఏఈ పాండు





**నరసింహులపేట ఆగస్టు16(పి.సి.డబ్ల్యూ న్యూస్):** నరసింహుల పేట మండల కేంద్రంలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత మరియు పొలం బాట కార్యక్రమం "పెద్ద నాగారం" గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నాణ్యమైన విద్యుత్ అందించడానికి శనివారం ఓవర్ లోడ్ 15kva ట్రాన్స్ఫార్మర్ నుండి 25 kva నూతన ట్రాన్స్ఫార్మర్ మొదలు పెట్టడం జరిగింది ఇందులో భాగంగా నరసింహులపేట ఏ ఈ పాండు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్తులకు విద్యుత్ ప్రమాదాల గురించి మరియు భద్రతల గురించి వివరిస్తూ మీ యొక్క ఇంటి పరిసరాలలో బట్టలు ఆరవేయడానికి జిఐ వైరు వాడరాదు అలాగే పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న లైన్లు మరియు కరెంటు ప్రవహించే ఎటువంటి వైరు (లైన్) తెగిపడిన అలాగే ట్రాన్స్ఫార్మర్పై వద్ద ఫీజులు పోయిన మీ విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించ గలరు మీరు నేరుగా వేసినచో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది కనుక ఎటువంటి అంతరాయం కలిగిన మీరు మరమ్మత్తులు చేయకుండా మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరని, విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు సహకరించగలరని పెద్ద నాగారం విద్యుత్ వినియోగదారులను కోరారు ఇకార్యక్రమంలో లైన్మెన్ లింగయ్య ఏ.ఎల్.ఎం అశోక్, ప్రశాంత్, రఫీ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే గొంగిడి. సునీతకి ఆహ్వాన పత్రిక అందజేసిన కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల రవి)




**రామన్నపేట ఆగస్టు 16(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ఈనెల 18వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలో గల కోట పైన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలకు తప్పకుండా హాజరు కావాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత కి ఆహ్వాన పత్రిక అందజేసిన పరిటాల రవికుమార్ గౌడ్

# అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

- తెలంగాణ సమరయోధులుగా గుర్తించండి

**యాదాద్రి ఆగస్టు16(పి.సి.డబ్ల్యూ న్యూస్):** 1200 మంది అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు.అమరుల సాక్షిగా ఉద్యమ సమయంలో పోలీసుల బూట్ల చప్పుళ్లతో తుపాకి తూటలతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని గర్జించి నందుకు అనేకమంది ఉద్యమకారులను సమైక్య పాలకులు జైల్లో నిర్బంధించి కోర్టుల చుట్టూ తిప్పి సంతోషించారేమో కానీ తెలంగాణ ప్రజలు ఆంధ్ర పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారని మరచిపోవద్దని ఆయన అన్నారు.తెలంగాణ ఉద్యమకారులను సమరయోధులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.కానీ రాష్ట్రం వచ్చిన తర్వాత ఉద్యమకారులకు దక్కాల్సిన గౌరవం దక్కలేదని రావలసిన గుర్తింపు రాలేదని గత ప్రభుత్వం ఉద్యమకారుల ఊసే ఎత్తలేదని ఆప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తిస్తామని చెప్పడంతో ఉద్యమకారులు ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇప్ప టికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 250 గల ఇంటి స్థలం, 25 వేల రూపాయల పెన్షన్, మిగతా రాయితీలు కల్పిం చి జార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్టుగానే మన రాష్ట్రంలో వెంటనే ప్రక్రియ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.



# చిరంజీవి బర్త్‌డేకు విశ్వంభర టీజర్ విడుదల

## ఆసక్తిగా ఎదురు చూస్తున్న అభిమానులు




మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. అందులో విశ్వంభర భారీ బడ్జెట్ తో వస్తోంది. వశిష్ట డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాను సోషియో ఫాంటసీ థ్రిల్లర్ గా తీసుకొస్తున్నారు. జెట్ స్పీడ్ తో షూటింగ్ జరుగుతోంది. త్వరలోనే రిలీజ్ కాబోతున్న ఈ సినిమా నుంచి భారీ అప్డేట్ రాబోతోంది. మూవీ టీజర్ ను ఇప్పటికే కట్ చేసినట్టు- తెలుస్తోంది. ఆగస్టు 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్టు- తెలుస్తోంది. త్వరలోనే రిలీజ్ డేట్ ను ప్రకటించబోతున్నారు. ఇప్పటికే ఆర్ ఆర్ కూడా కంప్లీట్ అయిపోయిందంట. గతంలో వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ పై కొన్ని విమర్శలు వచ్చాయి. వీఎఫ్ ఎక్స్ వీక్ గా ఉందనే ప్రచారం జరిగింది. అందుకే ఈసారి ఎలాంటి విమర్శలకు తావు లేకుండా చూస్తున్నారంట.

వశిష్ట అన్నిరకాల జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే మెగా ఫ్యాన్స్ మెచ్చే విధంగా టీజర్‌ను కట్ చేయించినట్టు తెలుస్తోంది. చిరంజీవి కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో వస్తున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. త్రిష, అషికా రంగనాథ్ హీరోయిన్లుగా చేస్తున్నారు. కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ సినిమాలో చిరంజీవి పాత కాలం నాటికి వెళ్లే సీన్స్ కూడా ఉంటయాంటున్నారు. వింటేజ్ చిరు లుక్ గురించి ఇప్పటికే చర్చ జరుగుతోంది. కాబట్టి చిరంజీవి లుక్ ఈ సినిమాలో మరింత ఇం-టె-స్ట్ ను పెంచే అవకాశాలు ఉన్నాయి. ఈ టీజర్ తో మెగా ఫ్యాన్స్ ను సంతృప్తి పరిచేసి మూవీపై భారీగా అంచనాలు పెంచాలని చూస్తున్నారు. సెప్టెంబర్ లోనే మూవీ రిలీజ్ అవుతుందనే టాక్ మొన్నటి వరకు నడిచింది. కానీ ఇప్పుడు అక్టోబర్ కు షిఫ్ట్ అయిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

# పూజా హెగ్డేను వెంటాడుతున్న బ్యాడ్‌లక్



ఒకప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలిగిన పూజా హెగ్డే, ప్రస్తుతం సరైన హిట్ కోసం కష్టాలు పడుతున్నారు. 'అల వైకుంఠపురములో' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆమె నటించిన చాలా సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయాయి. దీంతో ఆమెకు బ్యాడ్ లక్ వెంటాడుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి.అల వైకుంఠపురములో' తర్వాత పూజా నటించిన సినిమాలు వరుసగా నిరాశ పరిచాయి. అఖిల్‌తో చేసిన 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్', ప్రభాస్‌తో చేసిన 'రాధే శ్యామ్', విజయ్‌తో చేసిన 'బీస్ట్', రామ్ చరణ్‌తో చేసిన 'ఆచార్య' సినిమాలు బాక్సాఫీస్ వద్ద చతికిలపడ్డాయి. తెలుగులోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఆమెకు కలిసి రాలేదు. 'సర్కస్' , దేవా, 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' చిత్రాలు కూడా విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రతికూల స్పందన పొందాయి. అంతేకాకుండా, తమిళ నటుడు సూర్యతో చేసిన 'రెట్రో' కూడా నిరాశనే మిగిల్చింది. తాజాగా, ఆమె స్పెషల్ సాంగ్ చేసిన 'కూలీ' చిత్రం కూడా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఈ సినిమాలో 'మోనికా' పాటలో ఆమె డ్యాన్స్ అందరినీ మెప్పించినప్పటికీ, సినిమాలో ఆ పాట ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడంతో ప్రేక్షకులు నిరాశపడ్డారు. దీనిపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ కూడా జరిగింది. ఈ వరుస పరాజయాలు పూజా హెగ్డే కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తిరిగి ఫామ్‌లోకి రావడానికి ఆమెకు ఒక పెద్ద హిట్ ఎంత అవసరమో ఈ పరాజయాలు స్పష్టం చేస్తున్నాయి. ఆమె చేతిలో విజయ్ జన నాయగన్ సినిమా ఒక్కటే ఉంది. మరి భవిష్యత్తులో ఆమె లక్ ఎలా ఉంటుందో చూడాలి.

# రజనీ, అజిత్ ఆఫ్‌స్క్రీన్ గురించి పట్టించుకోరు: మాధవన్



విలక్షణ నటుడు ఆర్. మాధవన్ తన సినీ ప్రయాణం, వ్యక్తిగత సిద్ధాంతాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా తన ఆఫ్‌స్క్రీన్ ఇమేజ్‌కు సంబంధించి సూపర్‌స్టార్ రజనీకాంత్, తన స్నేహితుడు అజిత్ కుమార్‌ల నుంచి ఎంతో స్ఫూర్తి పొందానని ఆయన వెల్లడించారు. నటనకు అవసరం లేనప్పుడు తాను జుట్టుకు రంగు వేసుకోనని, సహజంగా ఉండేందుకే ఇష్టపడతానని స్పష్టం చేశారు.ఓ తాజా ఇంటర్వ్యూలో మాధవన్ మాట్లాడుతూ, "రజనీకాంత్ గారు ఆఫ్‌స్క్రీన్‌లో చాలా సాధారణంగా ఉంటారు, కానీ తెరపై అద్భుతాలు చేస్తారు. నా స్నేహితుడు అజిత్ కూడా అంతే. వారిని చూసి నేను నేర్చుకున్నది ఏమిటంటే, మన ఆఫ్‌స్క్రీన్ ఇమేజ్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను నాలా సౌకర్యంగా ఉంటాను," అని తెలిపారు. తనకు ఎవరితోనూ పోటీ లేదని, తన సామర్థ్యాలతో తనను తాను సవాలు చేసుకుంటూ ముందుకు వెళ్తానని ఆయన పేర్కొన్నారు.అవార్డుల గురించి ప్రస్తావిస్తూ, వాటి కంటే ప్రేక్షకుల అభిమానమే తనకు గొప్పదని మాధవన్ అన్నారు. "నలభై ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నా అవార్డులు రాలేదని కొందరు అనొచ్చు. కానీ నాకు వాటితో పనిలేదు. చిత్ర పరిశ్రమలో నా కన్నా గొప్ప నటులు ఎందరో ఉన్నారు. వారికి కూడా సరైన గుర్తింపు దక్కలేదు. దిలీప్ కుమార్ లాంటి మహానటుడికే జాతీయ అవార్డు రాలేదు" అని గుర్తుచేశారు.ఇన్నేళ్ల కెరీర్‌లో తనకు మంచి పాత్రలు లభించడమే సంతోషాన్నిస్తుందని మాధవన్ తెలిపారు. ఇటీవల ఆయన నటించిన 'ఆప్ జైసా కోయి' చిత్రం విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో 40 ఏళ్ల పెళ్లికాని యువకుడి పాత్రలో ఆయన నటనకు మంచి ప్రశంసలు దక్కాయి.

# బెంగాల్ ఫైల్స్ ట్రైలర్ విడుదల




ది కశ్మీర్ ఫైల్స్', 'ది తాష్కెంట్ ఫైల్స్' వంటి వివాదాస్పద చిత్రాలతో గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ది బెంగాల్ ఫైల్స్. ఈ సినిమాను అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది. అభిషేక్ అగర్వాల్, పల్లవి జోషి సహనిర్మాతలుగా వ్యవహరించిన ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, గోవింద్ నామ్‌దేవ్ వంటి ప్రముఖ నటు-లు కీలక పాత్రల్లో నటించారు.

# త్వరలో ఆఫ్రికాకు రాజమౌళి

## అక్కడే కీలక సన్నివేశాల చిత్రీకరన

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాపై ఆసక్తికరమైన అప్‌డేట్స్ వచ్చాయి. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి స్వయంగా ఈ సినిమా గురించి కొన్ని విషయాలు వెల్లడించారు. కేవలం కొన్ని ప్రెస్ మీట్‌లు లేదా అప్‌డేట్స్ ద్వారా సినిమా కథాంశాన్ని పూర్తిగా వివరించలేమని రాజమౌళి స్పష్టం చేశారు. సినిమా గురించి అప్పటికప్పుడు ఏది అప్‌డేట్ ఇవ్వాలో అదే ఇస్తామని తెలిపారు. దక్షిణాఫ్రికాలో ఇటీవల జరిగిన అల్లర్ల కారణంగా అక్కడ ప్లాన్ చేసిన షూటింగ్ వాయిదా పడింది. సెప్టెంబర్ రెండో వారంలో సౌత్ ఆఫ్రికాలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ ఆలస్యం కావడంతో, ఈ మధ్య హైదరాబాద్‌లోనే హీరోయిన్‌తో కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ప్రస్తుతం షూటింగ్స్ నిలిచిపోయిన నేపథ్యంలో సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ కోసం బిజీగా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో మునిగి పోయారు రాజమౌళి. ఈ క్రమంలో బాడీ ట్రాన్స్ఫర్మేషన్ మీద మహేష్ ఫోకస్ పెట్టాడు. ఈ సినిమా మహేష్ బాబు కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, రాజమౌళి స్థాయికి తగ్గట్టుగా భారీ బడ్జెట్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో తెరకెక్కుతుందని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబుతో పాటు- పృథ్వీ రాజ్ సుకుమారన్ తో పాటు- ప్రియాంక చోప్రా కీలక పాత్రలలో నటిస్తున్నారు.

# 'ఓజీ' నుంచి ప్రియాంక లుక్ విడుదల

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ఓజీ' నుంచి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్‌ను శనివారం చిత్ర బృందం అధికారికంగా విడుదల చేసింది. ఈ చిత్రంలో ఆమె 'కన్మణి' అనే పాత్రలో కనిపించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ పోస్టర్‌కు అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది.'రన్ రాజా రన్', 'సాహో' చిత్రాల ఫేమ్ సుజీత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. పవన్ కల్యాణ్‌ను మునుపెన్నడూ చూడని శక్తివంతమైన గ్యాంగ్‌స్టర్ పాత్రలో చూపించబోతున్నారు. ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ 'ఓజాస్ గంభీర' అనే పాత్రలో నటిస్తుండగా, ఆయన సరసన ప్రియాంక అరుల్ మోహన్ నటిస్తున్నారు. తాజా పోస్టర్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. భారీ తారాగణంతో, ఉన్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

